


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY





SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 సంచిక : 339 అమలాపురం ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ ఆదివారం 11 ఆగస్టు 2024 పేజీలు : 12 వెల : 2/-

## జగన్‌కు బాబు

# మాస్టర్ స్ట్రోక్!



### యాక్షన్ ప్లాన్ రెడీ!!

*ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గత వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలపై దృష్టి సారించారు. తాజాగా ఏపీలో వైసీపీ హయాంలో జరిగిన భూ ఆక్రమణలపై ఫోకస్ చేస్తున్న చంద్రబాబు జగన్ కు మరో మాస్టర్ స్ట్రోక్ ఇవ్వనున్నారు. ఈనెల 15నుండి వచ్చే నెల 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారు. ప్రజల భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం చేయనున్నారు.*

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్ట్ 15 నుండి సెప్టెంబర్ 30 వరకు రెవెన్యూ సదస్సులు **మిగతా 2లో..**

## కాంగ్రెస్ పెద్దలను కలిసిన

# జనసేనాని పవన్



**బెంగళూరు :** కాంగ్రెస్ హఠావో అని 2014 మార్చి 14న హైదరాబాద్‌లో తన పార్టీ **మిగతా 2లో..**

## వయనాడ్‌లో

# మోడీ పర్యటన



### ఏరియల్ సర్వే, బాధితులకు పరామర్శ

**వయనాడ్:** భారీ వరదలతో కొండ చరియలు జారిపడి విధ్వంసానికి గురైన కేరళలోని వయనాడ్‌లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించారు. శనివారం ఉదయం 11 గంటలకు కన్నూర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ప్రధాని మోడీకి.. కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్వాగతం పలికారు. అనంతరం వీరంతా వాయుసేనకు చెందిన హెలికాప్టర్‌లో వయనాడ్‌కు చేరుకున్నారు. ఆ మార్గంలోనే కొండచరియలు విరిగిపడిన ముండక్కై, చురాల్‌మల **మిగతా 2లో..**

## సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్‌ల ప్రారంభానికి

# ముహూర్తం ఖరారు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** సీతారామ ప్రాజెక్ట్‌కు చెందిన మూడు పంప్ హౌస్‌లు ప్రారంభోత్సవా నికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆగస్ట్ 15న ఆ మూడు పంప్ హౌస్‌లను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో బాగంగా ఈ ఆదివారం రోజున ట్రయిల్ రన్ మొదలు పెడుతున్నట్లు పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కు చెందిన మూడు పంప్ హౌస్‌ల ప్రారంభోత్సవ ఏర్పాట్లతో పాటు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ అనుమతులపై శనివారం మంత్రి ఉత్తమ్ **మిగతా 2లో..**

## సోమవారమే

# కవితకు బెయిల్?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో తీహార్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సోమవారమే బెయిల్ మంజూరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆమె దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్ సుప్రీం కోర్టులో సోమవారం విచారణకు **మిగతా 2లో..**

## జగన్ మాట

# శాసనం కాదు!

### జగన్ సంచలన డిమాండ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** కర్ణుడిచావుకు కోటి కారణాలు అనే సమాధానం వస్తుంది. ఇలాంటి వాటిలో కీలకమైన కారణం.. ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హల్చల్ చేస్తోంది. అదే.. మార్పులు. ఎన్నికలకు ముందు వైసీపీ అధినేత, సీఎం జగన్.. పార్టీలో టికెట్ల విషయంలో **మిగతా 2లో..**

## ఎందరో స్వతంత్ర పోరాటయోధుల ఫలం



# భారత స్వాతంత్ర్యం

4

## గిరిజన సంపూర్ణ హక్కుల సాధనకు నినదించాలి

4

# వైఎస్ జగన్‌కు అయ్యన్న ఆఫర్!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలో వైసీపీ 11 సీట్లకు పరిమితమైన సంగతి తెలిసిందే. దీంతో కూటమి నేతలు చెబుతున్నట్లు 10శాతం సీట్లు కూడా రానందుకు ప్రధాన ప్రతిపక్ష నేత హోదా రాని పరిస్థితి! అయితే ఈ విషయంపై ఇప్పటికే జగన్ స్పీకర్ కు లేఖ రాయడం, హైకోర్టును ఆశ్రయించడం తెలిసిందే. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్ష నేత హోదా ఇస్తామంటేనే అసెంబ్లీకి వస్తామని చెప్పడం సరైన ఆలోచన కాదని.. పులివెందుల ఎమ్మెల్యేగా ఆ ప్రాంత ప్రజల సమస్యలను ప్రస్థావించేందుకు జగన్ అసెంబ్లీకి రావాలని కూటమి నేతలు చెబుతున్నారు. అయితే... అసెంబ్లీలో **మిగతా 2లో..**

## వైజాగ్ రైల్వేజోన్‌పై ఏపీ సర్కార్

# కీలక నిర్ణయం..!




**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీకి విభజన సందర్భంగా కేంద్రం ఇచ్చిన కీలక హామీల్లో వైజాగ్ రైల్వే జోన్ కూడా **మిగతా 2లో..**

## మాజీమంత్రి విడదల రజినీపై

# తాజాగా ఓ ఫిర్యాదు



**మంగళగిరి, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీమంత్రి విడదల రజినీపై తాజాగా ఓ ఫిర్యాదు అందింది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో ఈ **మిగతా 2లో..**

# సైబర్ నేరాల నియంత్రణకు కమాండో వ్యవస్థ!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సైబర్ నేరాల నియంత్రణకు కొత్త వ్యవస్థను సిద్ధం చేసింది. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోందని హోం మంత్రి అనిత చెప్పారు. అందులో భాగంగా అపరిచితుల నుంచి మన ఫోన్లకు వచ్చే మెసేజ్, మెయిల్స్, వాట్సప్ మెసేజ్‌లకు స్పందించవద్దని, లోన్ యాప్, లాటరీ తగిలిందంటూ వచ్చే ఫోన్ కాల్స్‌తో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. సైబర్ క్రైమ్ నిరోధానికి విజయవాడలో సైబర్ నేరాలకు వ్యతిరేకంగా **మిగతా 2లో..**

## నాగబాబు కోసం

# పదవి రిజర్వ్




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తన అన్నయ్య నాగబాబు అంటే పవన్ కి ఎంతో ఇష్టం అని అందరికీ తెలిసిందే. నాగబాబు ఇచ్చిన అనేక పుస్తకాలు తాను చిన్న తనంలో చదివి సామాజిక అంశాల మీద అవగాహన పెంచుకున్నాను అని పవన్ కూడా కొన్ని సందర్భాలలో చెప్పి ఉన్నారు. ఇక నాగబాబు జనసేనకు పెద్ద దిక్కుగా మారి గత అయిదారేళ్లూ పనిచేస్తూ వస్తున్నారు. ఆయన తన **మిగతా 2లో..**

## విజయవాడ దుర్గ గుడిలో

# అపచారం

### అమ్మవారి నిజరూపం సోషల్ మీడియాలో ప్రత్యక్షం



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** విజయవాడ దుర్గమ్మ ఆలయంలో అపచారం చోటు చేసుకుంది. అమ్మవారి నిజస్వరూప దృశ్యాలు సోషల్ మీడియాలో ప్రత్యక్షం అయ్యాయి. దీంతో అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఓ మహిళా భక్తులు ఆలయ సిబ్బంది కళ్లు కప్పి, ఆలయం లోపలకి సెల్ ఫోన్ తీసుకువెళ్లారు. ఆ మహిళా భక్తురాలు ఆలయానికి సంబంధించిన వాటిన్నింటిని తన కెమెరాలో చిత్రికరించారు. ఆలయం వెలుపల, లోపల వీడియోలను సైతం రికార్డు చేశారు. ఆలయం అంతరాలయంలోని అమ్మవారి నిజరూపాన్ని సైతం తన కెమెరాలో రికార్డు చేసింది ఆ మహిళా భక్తురాలు. ఈ వీడియోలను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. అమ్మవారి ఆలయానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆలయం అధికారుల నిర్లక్ష్యం ఈ ఘటనతో మరోసారి బయటపడింది. ఆలయంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని చెప్పుకునే అధికారుల **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## మాస్టర్ స్ట్రోక్ !

నిర్వహిస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ఈ నెల 15వ తేదీన లాంఛనంగా ప్రారంభమయ్యే రెవిన్యూ సదస్సులను ప్రతి గ్రామంలోనూ నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. జగన్ హయాంలో వైసీపీ నేతలు భూ ఆక్రమణలకు పాల్పడ్డారని పేర్కొన్నారు.

**22 ఏ సెక్షన్ ను వైసీపీ నేతలు దుర్వినియోగం చేశారు :** గతంలోని వైసీపీ ప్రభుత్వ దోపిడి, దుర్మార్గపు చర్యల కారణంగా భూ సంబంధ సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు, తనకు రోజుకు వేల కొద్ది అర్జీలు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ నేతలు తమ భూములను ఆక్రమించారంటూ రాష్ట్రంలోని నలుమూల నుండి ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చాయన్నారు. 22 ఏ సెక్షన్ ను వైసీపీ నేతలు దుర్వినియోగం చేసి పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు.

**ప్రతి గ్రామంలోనూ రెవెన్యూ సదస్సులు :** రీ సర్వే పేరుతో తమ వారికి లాభం చేకూర్చేలా వైసీపీ నేతలు భూ రికార్డులను తారుమారు చేశారని ప్రతి రోజూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వీటన్నింటికీ పరిష్కారం చూపేందుకు ప్రతి గ్రామంలోనూ రెవెన్యూ సదస్సులు జరపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు పెద్ద రెవెన్యూ గ్రామాల్లో రోజంతా, చిన్న రెవెన్యూ గ్రామాల్లో సగం రోజు సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు.

**అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి విచారణ :** భూ ఆక్రమణలు, 22 ఏ భూముల అక్రమాలతోపాటు అన్ని రెవెన్యూ సంబంధిత సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి గ్రామానికి తహశీల్దార్ తోపాటు ఏడుగురు అధికారులు వచ్చి ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని చెప్పారు. ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి సమస్యపైన విచారణ జరిపి ఏం చర్యలు తీసుకున్నామో ఫిర్యాదుదారులకు తెలియజేస్తామని చెప్పారు.

**జగన్ హయాంలో జరిగిన భూముల దోపిడీ లెక్కలు తీసే ప్లాన్ :** ప్రతి రోజు ఉదయం 9 గంటలకే రెవెన్యూ సదస్సులు ప్రారంభమవుతాయని, ఏ గ్రామంలో ఎప్పుడు సదస్సులు నిర్వహిస్తారో ఈనెల 13వ తేదీ నాటికి షెడ్యూల్ రూపొందిస్తామని చెప్పారు. రెవెన్యూ సదస్సులపై గ్రామ గ్రామాన స్థానిక మీడియా, కరపత్రాలు, పోస్టర్లు ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలు తమ భూ సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులలో అర్జీలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు. ఈ సదస్సుల ద్వారా జగన్ హయాంలో జరిగిన భూముల దోపిడీ లెక్కలు తీసే యోచనలో ఉన్నారు చంద్రబాబు. అందుకే ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

**పేర్ల మార్పుతో :** తాజాగా విజయవాడలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాన్యుమెంటల్ పై ఉన్న జగన్ పేరును తొలిగించారు. జగన్ పేరును నగర పాలక సిబ్బంది తొలగించింది. పోలీసుల సమక్షంలోనే లైట్లు ఆర్పి జగన్ పేరు తొలగించడంపై వైసీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 2024లో అంబేద్కర్ విగ్రహాన్ని జగన్ ప్రారంభించారు. రూ. 400 కోట్లతో 125 అడుగుల విగ్రహాన్ని గత వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే, అంబేద్కర్ పేరు కంటే జగన్ పేరు పెద్దగా ఏర్పాటు చేసుకోవటంతోనే తొలిగించారంటూ టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

**ప్రాజెక్టులకు పాత పేర్లు :** ఇక, ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టులకు అసలు పేర్లను పునరుద్ధరిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 12 ప్రాజెక్టులకు వాటి అసలు పేర్లు అమల్లో ఉంటాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. గతంలో వైసిపి ప్రభుత్వం వైఎస్ఆర్ సహా వైసిపి నేతల పేర్లను సాగునీటి ప్రాజెక్టులకు పెట్టింది. వైఎస్ఆర్ పలనాడు కరవు నివారణ ప్రాజెక్టు పేరును మారుస్తూ ... గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టుగా నిర్ధారించారు. వైఎస్ఆర్ వేదాద్రి ఎత్తిపోతల పేరును మారుస్తూ ముక్త్యాల ఎత్తిపోతల పథకంగా నిర్ధారిస్తూ ఆదేశాలిచ్చారు.

## జనసేనాని పవన్

జనసేనను ప్రారంభించినపుడు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పవర్ ఫుల్ స్లోగన్. దానికి తగినట్లుగానే ఆయన ఎక్కడా కాంగ్రెస్ ప్రముఖులను ఈ పదేళ్లలో కలిసింది లేదు. అలాంటిది హఠాత్తుగా పవన్ బెంగళూరు వెళ్లారు. అది కూడా ఉప ముఖ్యమంత్రి హోదాలో. కుంకీ ఏనుగులను ఏపీకి తీసుకుని రావడం కోసం ఆయన అధికారిక పర్యటన పెట్టుకున్నారు. అయితే ఆయన అక్కడ కాంగ్రెస్ సీఎం సిద్ధరామయ్యను కలిశారు. సంబంధిత కాంగ్రెస్ మంత్రిని కూడా కలిశారు. అధికార ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇదంతా బాగానే ఉంది. కానీ పవన్ బెంగళూరు పర్యటన మీద రాజకీయ చర్చ కూడా సాగుతోంది. పవన్ కళ్యాణ్ కోరి మరీ కాంగ్రెస్ పెద్దలను కలవడం వెనక బిగ్ ట్విస్ట్ ఉందని పుకార్లు అయితే షికార్లు చేస్తున్నాయి. ఆయనను చంద్రబాబే ఒక సీరియస్ మ్యాటర్ కోసం పంపించారని అని అంటున్నారు. ఏపీ రాజకీయాలను ఇపుడు బెంగళూరు ప్రభావం చేస్తోంది. కాంగ్రెస్ లో ట్రబుల్ షూటర్ గా ఉన్న కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో వైసీపీ అధినాయకత్వం టచ్ లో ఉందని వార్తలు కూడా అధికంగా వస్తున్నాయి. తద్వారా కాంగ్రెస్ తో సాన్నిహిత్యం నెరిపి ఇండియా కూటమిలో చేరేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోంది అని అంటున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన వైసీపీ ధర్నాలో ఇండియా కూటమి పెద్దలు కనిపించారు. దాంతో వైసీపీ రూట్ పొలిటికల్ గా ఏంటి అన్నది క్లియర్ అవుతోంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే ఎన్డీయే కూటమికి ఇక సహకారం ఉండదని వైసీపీ చెబుతోంది. బీజేపీ టీడీపీ జనసేనతో కలసి ఉండడంతో అది కుదిరే వ్యవహారం కాదు. పైగా రాజకీయంగా చూసినా వైసీపీ మళ్ళీ బలపడాలి అంటే ఇండియా కూటమి వైపు ఉండడమే బెటర్ అని ఈ పార్టీ భావిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇండియా కూటమికి వైసీపీ దగ్గర కావడంతో ఏపీలోని పొలిటిక్స్ ఒక్కసారిగా హీటెక్కాయని అంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జగన్ ని ఇండియా కూటమికి దగ్గర చేయకుండా ఉండేందుకు చంద్రబాబు తన మార్క్ పాలిటిక్స్ కి తెర తీశారు అని అంటున్నారు. జగన్కి జాతీయ స్థాయిలో ఏ కూటమి కానీ పార్టీ అండ కానీ లేకుండా చేస్తేనే వైసీపీ నిర్వీర్యం అవుతుందని అన్నది బాబు మార్క్ ఆలోచన అని అంటున్నారు. కాంగ్రెస్ తో వైసీపీ సాన్నిహిత్యంగా ఉంటూ ఇండియా కూటమిలో చేరితే మాత్రం అది ఏపీ తెలంగాణా రాజకీయాల మీద కూడా తీవ్ర ప్రభావం పడేలా ఉంటుందని బాబు తనదైన సందేశాన్ని కర్నాటక కాంగ్రెస్ నేతలకు పవన్ ద్వారా పంపించారు అని అంటున్నారు. నిజానికి చూస్తే కాంగ్రెస్ లోనూ టీడీపీ అధినాయకత్వానికి మంచి సంబంధాలు ఉన్నాయి. డీకే శివకుమార్ వంటి ట్రబుల్ షూటర్స్ తోనూ స్నేహం ఉంది. ఒక విధంగా జాతీయ రాజకీయాల్లో టీడీపీ ఇపుడు కీలకంగా ఉంది. దాంతో పాటు అయిదేళ్ళ ఎన్డీయే సర్కార్ ని నడవనీయకుండా చేయాలి అని ఇండియా కూటమి పెద్దలు భావిస్తున్నారు. అదే జరిగితే బాబు టీడీపీ అలాగే బీహార్ లోని జేడీయూతో టచ్ లో ఉండడం ఇండియా కూటమికి కూడా అవసరమే అని అంటున్నారు.

## మోడీ పర్యటన

తదితర ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే చేశారు. ప్రధాని వెంట కేంద్రమంత్రి సురేశ్ గోపి కూడా ఉన్నారు. ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోడీ కాల్?పెట్టలో పర్యటించారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో మోడీ పర్యటించారు. ఆ తర్వాత సహాయక చర్యల్లో పాల్గొన్న రెస్క్యూ సిబ్బందితో మోడీ భేటీ అయ్యారు. అనంతరం వయనాడ్‌లోని పలు సహాయ శిబిరాలు, ఆసుపత్రులను ప్రధాని మోడీ సందర్శించారు. వయనాడు బాధితులను, క్షతగాత్రులను పరామర్శించారు. ఆ తర్వాత అధికారులతో మోడీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండచరియలు విరిగిపడిన ఘటన గురించి, కొనసాగుతున్న సహాయక చర్యల గురించి ఆయనకు అధికారులు వివరించారు. ఈ భారీ ప్రకృతి విపత్తులో కనీసం 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. వందల మంది గాయపడగా, వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## శ్రీకృష్ణదేవరాయలు పట్టాభిషేక మహోత్సవం




**అమలాపురంటౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురంలో బస్టాండ్ ఎదురుగా రంగా సెంటర్ నందు శ్రీకృష్ణదేవరాయలు పట్టాభిషేక మహోత్సవం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి శివప్రసాద్ ప్రారంభోపన్యాసం శ్రీకృష్ణదేవరా యలు గొప్పతనం ,విశిష్టత అందరూ ఐక్యంగా ఉండడానికి స్ఫూర్తిగా తీసుకొని అందరూ ప్రయాణం చేయాలని కోరగా,ముఖ్య అతిథి నల్లా చంద్రరావు తనయులు అజయ్,వారితమ్ముడు మిత్రులు పాల్గొని అందరూ శ్రీకృష్ణ దేవరాయలు ధర్మం,ధైర్యం,శౌర్యం గురించి తెలియ జేయగా దంగు డు బియ్యం శ్రీనివాసరావు ఆంధ్రభోజుడు శ్రీకృష్ణేవరాయులు ఘన చరిత్ర తెలియ జేసి అందరినీ కార్యోన్ముఖులను చేశారు,ఈ కార్యక్రమం యావత్తు శ్రీకృష్ణదేవరాయ యూత్ ఫెడరేషన్ అడపా ప్రకాష్ వారి యూత్ సభ్యులు ఆధ్వర్యంలో బాణా సంచా కాల్పులతో జరిగినది.

## ముహూర్తం ఖరారు

సచివాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటిపారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జా, సహాయ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇఎన్సీ అనిల్ కుమార్, డిప్యూటి ఇఎన్సీ కే శ్రీనివాస్ తదితరులు ఈ సమీక్ష లో పాల్గొన్నారు. పంప్ హౌస్‌ల ప్రారంభోత్సవం రోజున ఖమ్మం జిల్లా వైరాలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కు గోదావరి జలాల నుంచి 67 టీఎంసీల కేటాయింపుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. సీతారామ లిఫ్ట్ ఐరిగేషన్ నిర్మాణపు పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. ప్రతి ఎకరాకు నీరందించి సేద్యంలోకి తేవాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా నీటిపారుదల శాఖాధికారులు పనులను వేగవంతం చేయాలని ఆయన చెప్పారు. ప్రాజెక్ట్ నిర్మాణపు అనుమతులు చివరి దశకు చేరడంతో పాటు గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డుకు చేరిందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. అదే సమయంలో సుప్రీంకోర్టు తో పాటు కేంద్ర పర్యావరణం అటవీ శాఖాల అనుమతులపై దృష్టి సారించి సంబంధించిన అధికారులతో సంప్రదింపులు జరపాలని అధికారులకు ఆయన సూచించారు. కాలువల నిర్మాణంలో అడ్డుగా ఉన్న రైల్వే క్రాసింగ్ ల వద్ద నిర్మాణం ఆగి పోకుండా ఉండేలా ఆ శాఖతో చర్చించి ఒక నిర్ణయం తీసుకోవాలన్నారు. 34.561,37.551 కిలోమీటర్ల వద్ద ఉన్న క్రాసింగ్ ల విషయమై మంత్రి ఉత్తమ్ ప్రస్తావిస్తూ రైల్వే శాఖతో చర్చించి ఆ శాఖా నిబంధనల మేరకు సత్వరం నిర్ణయం తీసుకోవాలన్నారు.

## కవితకు బెయిల్ ?

రానున్నది. వారం రోజుల పాటు ఢిల్లీలో కవిత బెయిలు కోసం న్యాయవాదులతో చర్చలు జరిపి వచ్చిన కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో చేసిన చిట్ చాట్‌లో కవితకు బెయిల్ ఖాయం అన్న సంకేతాలు ఇచ్చారు. వచ్చే వారం కవితకు బెయిల్ వస్తుందని .. ఈ అంశం ప్రాసెస్ లో ఉందని కేటీఆర్ అన్నారు. ఆయన చెప్పిన మాటల ప్రకారం.. కవిత బెయిల్ పిటిషన్ సుప్రీంకోర్టులో లిస్టు అయినట్లుగా వివరాలు బయటకు వచ్చాయి. కవిత ఇప్పటి వరకు పదకొండు కేజీల బరువు తగ్గారని .. ఆరోగ్య సమస్యలు ఉన్న కారణంగా మెడికల్ గ్రౌండ్స్ మీద బెయిల్ కోరితే.. కోర్టు సంతృప్తి పడితే బెయిల్ వచ్చినట్లే అని అంటున్నారు. పదిహేడు నెలల పాటు ఇదే కేసులో జైల్లో ఉన్న మనీష్ సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చింది. వచ్చే వారం లోనే ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు కూడా బెయిల్ వస్తుందని అంటున్నారు.

## శాసనం కాదు!

సంస్కరణలు తీసుకు వచ్చారు. అప్పటి వరకు ఉన్న ఎమ్మెల్యేలను పక్కకు తప్పించి.. దాదాపు 85 నియోజకవర్గాల్లో కొత్త వారికి అవకాశం కల్పించారు. కొందరిని వేర్వేరు నియోజకవర్గాలకు పంపించారు. ఈ పరిణామాలతో ప్రజలు తనను తిరిగి ముఖ్యమంత్రిని చేస్తారని జగన్ అంచనా వేసుకున్నారు. దీనికి కారణం.. ఐప్యాక్ సర్వే సహా.. సొంతగా మీడియా ద్వారా చేయించిన సర్వేలు. మీరంటే జనం విరగబడి పోతున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలంటేనే విరుచుకుపడుతున్నారని సర్వేలు అప్పట్లో జగన్‌కు రొద పెట్టాయి. దీంతో జగన్ మార్పులు చేశారు. అయితే.. ఈ మార్పుల కారణంగా.. హర్ట్ అయిన వారిని ఆయన ఓదార్చ లేక పోయారు. కనీసం పిలిచి కూడా వారిని అనునయించలేక పోయారు. %-%నా మాటే శాసనం అన్నట్టుగా జగన్ మార్పులకు శ్రీకారం చుట్టారు. తర్వాత.. ఏం జరిగిందంటే.. మార్పులను నాయకులు కొందరు తప్పుబట్టి.. పొరుగు పార్టీల్లోకి వెళ్లి విజయం దక్కించుకున్నారు. కానీ, ఈ అవకాశం లేనివారు మాత్రం మౌనంగా ఉన్నారు. ఈ మౌనమే పార్టీ కొంప ముంచిందని అంటు న్నారు. టికెట్లు దక్కని సిట్టింగ్ ఎమ్మెల్యేలు .. టికెట్లు తెచ్చుకున్నవారికి సహకరించకపోగా.. పార్టీకి యాంటీగా ప్రచారం చేశారు. గుంటూరు వెస్ట్, తిరువూరు, విజయవాడ సెంట్రల్ వంటి అనేక నియోజకవర్గాలలో టికెట్ దక్కని వారు పార్టీలోనే ఉన్నా.. అభ్యర్థులకు ఏమాత్రం సహకరించలేదు. పైగా.. సహకరిస్తున్న ట్టుగా నటించారు. ఈ విషయంలో తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి బయటపడిపోయారు.

## వైఎస్ జగన్‌కు అయ్యన్న ఆఫర్ !

ఎక్కువ సమయం తనకూ ఇవ్వాల్సి వస్తుందనే ప్రతిపక్ష నేత హోదా ఇవ్వడం లేదని జగన్ చెబుతున్నారు. ఈ నేపథ్యలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా.. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అసెంబ్లీకి రావాలని నిర్ణయించుకుంటే అసెంబ్లీలో మాట్లాడేందుకు తగినంత సమయం ఉంటుందని తెలిపారు. రూల్స్ ప్రకారం ఆయనకు ఇవ్వాల్సినంత సమయం ఇస్తామని తెలిపారు. అవును... జగన్ ఇప్పుడు ముఖ్యమంత్రి కాదని గుర్తుచేస్తూ.. ఆయన కేవలం ఎమ్మెల్యే మాత్రమే అని చెబుతూ.. అందరి సభ్యుల్లాగానే ఆయన కూడా అసెంబ్లీ వచ్చి తన నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై మాట్లాడవచ్చని.. ఎమ్మెల్యేగా మాట్లాడేందుకు ఆయనకు తగిన సమయం దొరుకుతుందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. ఇదే సమయంలో... ప్రతిపక్ష హోదా లేదనే కారణంతో జగన్ అసెంబ్లీని బహిష్కరించడం సరికాదని స్పీకర్ తెలిపారు. ఇదే క్రమంలో... పదవులు శాశ్వతం కాదని, తనను అసెంబ్లీకి ఎన్నుకున్న ప్రజల సమస్యలకు ప్రాతినిధ్యం వహించాల్సిన బాధ్యత జగన్ పై ఉందని స్పీకర్ అన్నారు. మాట్లాడే అవకాశం రాదనే భావనలో జగన్ ఎందుకు ఉన్నారని అయ్యన్న ప్రశ్నించారు. ఇదే సమయంలో... జగన్ మాత్రమే కాదు, వైసీపీ ఎమ్మెల్యేలందరికీ సమస్యలు లేవనెత్తే అవకాశం ఉంటుందని.. పార్టీ బలాబలాలకు అనుగుణంగా మాట్లాడేందుకు సమయం కేటాయిస్తామని స్పీకర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా అసెంబ్లీకి రానని చెప్పడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు!

## పదవి రిజర్వ్

తమ్ముడు కోసం బలంగా నిలబడ్డారు. ఆయన కేవలం పవన్ అంటే ప్రేమతోనే పాలిటిక్స్ లోకి వచ్చారు. ఈ రోజులలో పదవులు అంటే వద్దు అనే వారు ఎవరూ ఉండరు. కానీ నాగబాబు మాత్రం పదవుల విషయంలో దూరంగానే ఉంటున్నారు ఇది మాటలకే కాదు చేతలలో కూడా అమలు చేసి చూపించారు. 2019లో నరసాపురం నుంచి పోటీ చేసి తక్కువ మెజారిటీ తేడాతో ఓడిన నాగబాబు ఈసారి పోటీకి పట్టుబట్టలేదు. అనకాపల్లి లోక్ సభకు పోటీ చేయాలని పార్టీ కోరితే అక్కడికి వెళ్లారు. ఆ తరువాత సీట్ల సర్దుబాటులో బీజేపీకి ఆ సీటు ఇవ్వాల్సి వస్తే మరో మాట లేకుండా తప్పుకున్నారు. దటీజ్ నాగబాబు అనిపించారు. అంతే కాదు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టీటీడీ చైర్మన్ పోస్టుకు నాగబాబు పేరు ఖాయం అని ప్రచారం సాగితే ఆయనే ముందుకు వచ్చి తనకు ఏ పదవుల మీద ఆశ లేదని మరోసారి ఖండితంగా చెప్పేశారు. అయితే నాగబాబు మాత్రం పిఠాపురం నియోజకవర్గం చూసుకుంటూ పవన్ కి సహకారంగా ఉంటూ వస్తున్నారు. అలాంటి ఆయనకు తమ్ముడు పవన్ పదవి ఇవ్వాలని చూస్తున్నారుట. అదే ఫిలిం డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి అని అంటున్నారు. కేబినెట్ ర్యాంక్ తో కూడిన ఈ పదవి సీనియర్ నటుడుగా కూడా ఉన్న నాగబాబుకు ఇవ్వడం న్యాయం అని అంటున్నారు. ఈ పదవిలో నాగబాబు తన అనుభవాన్ని అంతా రంగరించి అటు సినీ పరిశ్రమకు ఇటు ఏపీ ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటారు అని అంటున్నారు ఏపీలో నామినేటెడ్ పదవుల పందేరం మరి కొద్ది రోజులలో మొదలు కానుంది అని అంటున్నారు. దాంతో కీలకమైన ఈ పదవికి నాగబాబు పేరు వినిపిస్తోంది. దానిని ఆయనకు రిజర్వ్ చేసి పెట్టేశారు అని అంటున్నారు. నాగబాబు ఈ పదవిని తీసుకోవాలని కూడా అభిమానులు సైతం కోరుతున్నారు. మరి నాగబాబు నాకు పదవులు వద్దు అనకుండా ఈ పదవిని చేపట్టాలని అందరి ఆశగా ఉంది. మెగా ఫ్యామిలీలో నాగబాబు కూడా ఏదైనా పదవి చేపడితే మొత్తం అన్నదమ్ములు అందరికీ న్యాయం జరిగింది అని సంతృప్తి పడవచ్చు అన్నది అభిమానుల ఆలోచన. మరో వైపు చూస్తే ఎమ్మెల్సీ రాజ్యసభ వంటి వాటి విషయంలో కూడా నాగబాబు పేరు ఉంది కానీ మరో రెండేళ్లకు కానీ ఆ పదవులు ఖాళీ అవవు. అప్పటిదాకా నాగబాబు ఈ పదవిలో ఉంటే 2026 నాటికి ఆయన రాజ్యసభకు నెగ్గి కేంద్ర స్థాయిలో మంత్రి అయినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు. మొత్తానికి చూస్తే నాగబాబు అన్నయ్యకు పదవి ఇవ్వాలని పవన్ చాలా సీరియస్ గానే ఆలోచిస్తున్నారు అని అంటున్నారు.

## ఓటు సామాన్యుడు వజ్రాయుధం

### 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కును వినియోగించుకోవాలి




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థి ఎన్నికల నిర్వహణపై పూర్తి స్థాయి అవగాహన ఏర్పరుచుకోవాలని మండపేట ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత, వల్లూరి చిన్నారావు, స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్, ఉపాధ్యాయిని రేణుకా దేవీలు అన్నారు. మండపేట ఎంపీఎస్ స్కూల్లో విద్యార్థులకు నిర్వహించిన కేబినెట్ ఎన్నికలను వారు పరిశీలించి మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశ ప్రజలకు ఇచ్చిన వజ్రాయుధం ఓటు హక్కు అన్నారు. ఒకప్పుడు ఓటు హక్కు కొన్ని ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమై ఉండేదన్నారు. అయితే ఈ దేశ పాలకులను ఎన్నుకునే అవకాశం దేశం లో ప్రతి పౌరుడికి వుండాలనే ఉద్దేశ్యం తో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు ఉండేవిధంగా అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. దేశం లో ఈ సార్వత్రిక ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఏటా వీటిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్, కెప్టెన్, వైస్ కెప్టెన్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా 6 నుండి 10 వ తరగతి వరకు విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాద్యాయులు మహేష్, బాలకృష్ణ, కృష్ణ, గోవిందు, వేంకటేశ్వరరావు, మణికంఠ తదితరులు ఎన్నికల విధుల్లో పాల్గొన్నారు.

## కీలక నిర్ణయం..!

ఒకటి. ఈ హామీకి పదేళ్లు నిండిపోయినా ఇంకా మోక్షం కలగలేదు. దీనికి కర్ణుడి చావుకి ఉన్నన్ని కారణాలు ఉన్నాయి. వీటిలో ఏపీ ప్రభుత్వం భూకేటాయింపు కూడా ఒకటి. గతంలో వైసీపీ ప్రభుత్వం వైజాగ్ రైల్వే కోసం ఇచ్చిన భూమిపై కేంద్రం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ రైల్వే జోన్ ఏర్పాటు చేయలేదు. దీంతో ఇప్పుడు కూటమి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. వైజాగ్ రైల్వే జోన్ హామీ అమలుపై సీఎం చంద్రబాబు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో తాజాగా మరోసారి చర్చలు జరిపారు. ఇందులో వైజాగ్ రైల్వే జోన్ ఏర్పాటుకు అవసరమైన, తగిన భూమిని ఇస్తే ముందుకెళ్తామని సూచించారు. దీంతో చంద్రబాబు కూడా అందుకు అంగీకరించారు. గతంలో వైసీపీ ఇచ్చిన భూమి ముంపు ప్రాంతంలో ఉందని, దాని స్థానంలో మరో భూమి ఇచ్చేందుకు చంద్రబాబు అంగీకరించినట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. త్వరలో ఈ భూమిని రైల్వేశాఖకు అప్పగిస్తారు. వైజాగ్ రైల్వే జోన్ ఏర్పాటు విషయంలో ఏపీ-ఒడిశా మధ్య కూడా సమస్యలు ఉన్నాయి. వైజాగ్ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్రం గతంలో అంగీకరించింది. అయితే ఇప్పటికే ఉన్న తూర్పు కోస్తా రైల్వే జోన్ నుంచి వైజాగ్ ను తొలగిస్తే తమకు ఇబ్బందులు తప్పవని ఒడిశా వాదిస్తోంది. అసలే ఒడిశాకు చెందిన అశ్వినీ వైష్ణవ్ రైల్వేమంత్రిగా ఉండటంతో ఈ సమస్యను ఆయన ఎలా అధిగమిస్తారన్నది చూడాల్సి ఉంది

## తాజాగా ఓ ఫిర్యాదు

మేరకు పల్నాడు జిల్లా యడ్లపాడుకు చెందిన కోటయ్య అనే వ్యక్తి.. మాజీ మంత్రిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో రజినీ వల్ల తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాట్లు చెబుతూ, వాటిని వెల్లడించారు. టీడీపీ ఆఫీసులో నిర్వహించిన గ్రీవెన్స్ లో మాజీమంత్రి విడదల రజనీపై కోటయ్య అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ఇందులో భాగంగా... వైసీపీ ప్రభుత్వం హయాంలో విడదల రజినీ తన మరిది గోపీనాథ్ పేరుతో తమ దగ్గర మూడు ఎకరాల భూమి కొన్నారని.. దానికి సంబంధించి ఇంకా రూ.25 లక్షలు చెల్లించకుండా రేపు, మాపు అంటూ వేధిస్తున్నారని తెలిపాడు. ఈ సందర్భంగా తనకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినతిపత్రం స్వీకరించిన మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, టీ.ఎన్.ఎస్.ఎఫ్. అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ లు సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరికొన్ని పరిష్కారాల కోసం ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రజానికం వినతిపత్రాలతో తరలి వచ్చారని తెలుస్తోంది. తమపై గత ప్రభుత్వంలో అక్రమ కేసులుపెట్టారని, వాటిని తొలగించాలని కొంతమంది కోరితే.. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఇంకొంతమంది తమ వినతిపత్రాలు అందజేశారు. ఇదే సమయంలో తమ పెన్షన్లు రద్దు అయ్యాయని.. వాటిని పునరుద్ధరించాలని ఇంకొంతమంది కోరారు! ఇదే క్రమంలో... నెల్లూరు జిల్లా, కావలి నియోజకవర్గం, దగదర్తి గ్రామానికి చెందిన పవన్ కుమార్... టీడీపీ వాళ్లమనే కక్షతో తమ కుటుంబంపై తప్పుడు కేసులు పెట్టారని ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో... సుమారు 40 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న పొలాన్ని కొంతమంది కబ్జా ఏశారని, పొలంలో అడుగుపెడితే నరికేస్తామంటూ బెదిరిస్తున్నారని పల్నాడు జిల్లాకు చెందిన మహిళ విజయనిర్మల ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలోనే మాజీమంత్రి విడదల రజనీపైనా ఫిర్యాదు చేశారు. ఆమె వేదిస్తున్నారని ఆరోపిస్తూ గ్రీవెన్స్ లో వినతిపత్రం ఇచ్చారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి!

## కమాండో వ్యవస్థ !

నగర పోలీసులు సైబర్ క్రైమ్ అవేర్నెస్ వాక్ థాన్ నిర్వమించారు. రోజురోజుకూ సైబర్ నేరాలు బాగా పెరిగిపోతున్నాయని, అమాయకులను నమ్మించి వారి ఖాతాల నుంచి లక్షల్లో దోచేస్తున్నారని అనిత అన్నారు. ఇలాంటి నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హోంమంత్రి పేర్కొన్నారు. ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని హోంమంత్రి అనిత హెచ్చరించారు. టెక్నాలజీ పెరిగిన తరువాత నేరాలు పెరిగాయన్నారు. టెక్నాలజీ వల్ల మనుషుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని అనిత పేర్కొన్నారు. ఈరోజు నుంచి ఈ రాశులకు టైమ్ వచ్చింది.. యోగాన్ని అనుభవిస్తారు మహ్మద్ సిరాజ్‌కు జూబ్లీహిల్స్‌లో ఇంటి స్థలం కేటాయింపు ప్రత్యేక వ్యవస్థ సైబర్ నేరాలను అరికట్టేందుకు 250 మంది సైబర్ కమాండోలు, 2000 మందికి సైబర్ సోల్జర్స్ శిక్షణ ఇచ్చి నగర పోలీసులు నియమించారు. టెక్నాలజీ పెరిగిన తరువాత నేరాలు పెరిగాయన్నారు. టెక్నాలజీ వల్ల మనుషుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని అనిత పేర్కొన్నారు. దేశంలో 1700 కోట్లు 4 నెలల్లో సైబర్ నేరాల వల్ల పోగొట్టుకున్నారని తెలిపారు. చదువుకున్న వాళ్ళే సైబర్ నేరాలకు బలి అవుతున్నారన్నారు. ఫేస్ బుక్ లేదు అంటే ఆశ్చర్య పోతున్నారన్నారు. ఒక్క క్లిక్ తో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయం చిన్న చిన్న పిల్లలు సైబర్ నేరాలకు గురై ఆత్మహత్య చేసుకుంటున్నారని అనిత చెప్పుకొచ్చారు. 50 లక్షల లోన్ ఇస్తానని తనకు కూడా మెసేజ్ చేశారన్నారు. లోన్ యాప్స్ వల్ల యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వివరించారు. ఐఏఎస్, ఐపీఎస్ లు కూడా సైబర్ నేరగాళ్లకు బలైన వాళ్ళేనని హోంమంత్రి అనిత అన్నారు. స్టేట్ సైబర్ సెల్ కో ఆర్డినేషన్ టీం ఏర్పాటు చేస్తామన్నారు. మన భవిష్యత్ మన చేతిలో ఉందని.. కేస్ పెడతా అని బెదిరించగానే.. అసలు ఎందుకు తమపై కేస్ పెడుతున్నారు అని ప్రశ్నించడం లేదని వంగలపూడి అనిత అన్నారు.

## అపచారం

మాటలు వట్టివేనని ఈ ఘటనతో తేలిపోయింది. గతంలో కూడా ఆలయ సిబ్బంది పలుమార్లు ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అమ్మవారి నిజరూపాన్ని సైతం సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో భక్తులు మండిపడుతున్నారు. దుర్గమ్మ ఆలయంలో సెల్ ఫోన్ నిషేధమనే నిబంధన ఉన్నా అమ్మవారి నిజస్వరూపం దృశ్యాలు బయటకు రావడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమ మనోభావాలు దెబ్బ తీస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎడిటర్ వాయిస్

# విద్వేష బిల్లు!

రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26, 27, 28, 29, 30కి విరుద్ధంగా ఉంది. భూమి రాష్ట్ర జాబితాకు సంబంధించినది. కానీ, కేంద్రం బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా సమాఖ్య వ్యవస్థపై దాడికి పాల్పడింది. ఈ బిల్లు ద్వారా ముస్లిమేతరులు కూడా వక్ఫ్ పాలక మండలిలో సభ్యులుగా ఉండాలనే నిబంధన పెడుతున్నారు. ఇది మత స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడిగా భావించాలి. విద్వేషపూరిత, రాజ్యాంగ వ్యతిరేక వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్రం పూర్తిగా ఉపసంహరించుకునేలా అటు పార్లమెంటులో ప్రతిఘటించడంతో పాటు పార్లమెంటు వెలుపల ప్రజాక్షేత్రంలోనూ విశాల ఐక్యతతో లౌకిక ప్రజాతంత్ర శక్తులు ఉద్యమించడం అవసరం. ముస్లింలు తమ దేవుని పేరుపై ధార్మిక ప్రయోజనాల కోసం అంకితం చేసిన స్థిర, చరాస్తులను వక్ఫ్ ఆస్తులు అంటారు. వక్ఫ్ ఆస్తిని ఎవరికీ అమ్మడం లేదా బదలాయించడం కుదరదు. వక్ఫ్ నుంచి వచ్చే ఆదాయం సాధారణంగా విద్యా సంస్థలు, శ్మశాన వాటికలు, మసీదులు, షెల్టర్ హోమ్‌ల వంటివాటి నిర్వహణకు ఉపయోగిస్తారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు ప్రభుత్వాలు నామినేట్ చేసిన సభ్యులతో కూడిన చట్టబద్ధమైన సంస్థ వక్ఫ్ బోర్డు. బోర్డు ప్రతి ఆస్తికి ఒక కస్టోడియన్‌ను నియమిస్తుంది. దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని ఉద్దేశిత ప్రయోజనాలకు ఉపయోగించేలా చూస్తుంది. 1964లో స్థాపించబడిన సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ దేశమంతటా గల రాష్ట్ర స్థాయి వక్ఫ్ బోర్డులను పర్యవేక్షిస్తుంది. సలహాలు, సూచనలు అందిస్తుంది. వక్ఫ్ చట్టం ప్రకారం.. ఒక ఆస్తిని 'వక్ఫ్ ప్రాపర్టీ'గా గుర్తించే అధికారాన్ని వక్ఫ్ బోర్డుకు కల్పించారు. ఒక ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించాలా లేదా అనే వివాదం తలెత్తినప్పుడు, చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం ట్రిబ్యునల్ నిర్ణయమే అంతిమంగా ఉంటుంది. ఒక ప్రాపర్టీ వక్ఫ్ ఆస్తినా?, లేక ప్రభుత్వ భూమినా? అనేది జిల్లా కలెక్టర్ నిర్ణయిస్తారని సవరణ బిల్లులో ప్రతిపాదించారు. తద్వారా వక్ఫ్ ఆస్తులపై ప్రభుత్వాధిపత్యం ఏర్పడుతుంది. అది బదలాయింపులకు దారి తీయొచ్చు. వక్ఫ్ చట్టంలోని మౌలికాంశాలపై దాడి చేస్తున్నందునే ఈ సవరణ బిల్లును ముస్లింలు, లౌకిక శక్తులు వ్యతిరేకిస్తున్నారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బిల్లు ప్రవేశపెడుతూ వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమని చెప్పడం పార్లమెంటును, దేశాన్నీ తప్పుదారి పట్టించడమే! ఇది ముమ్మాటికీ విద్వేష సృష్టికే! త్వరలో జరగనున్న హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రజల్లో మత విభజన తీసుకొచ్చి రాజకీయ లబ్ధి పొందడానికి చేసిన ఒక ప్రయత్నమన్న మాట వాస్తవ దూరం కాదు. బిల్లులను ప్రవేశపెట్టడానికి మంత్రి సిద్ధమైనప్పటి నుండే ప్రతిపక్షాల నిరసన ప్రారంభమైంది. ఆయా పార్టీల నేతలు సవరణ బిల్లును నిర్ద్వంద్వంగా ఖండించడం, గట్టిగా ప్రతిఘటించడంతో పాలకపక్షం గుక్కతిప్పుకోలేకపోయింది. బిల్లును ఇండియా వేదికలోని పార్టీలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకించాయి. వైసిపి ఎంపి మాట్లాడుతూ సంప్రదింపులు లేకుండా ఈ బిల్లును ప్రవేశపెట్టడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. సవరణ బిల్లును ఆ పార్టీ వ్యతిరేకిస్తుందా లేక సర్కారుకు భవిష్యత్తులో తలొగ్గుతుందా అన్న స్పష్టత రావాల్సి ఉంది. తెలుగుదేశం పార్టీ బిల్లుకు మద్దతు ఇవ్వడం తన లౌకిక స్వభావానికి ద్రోహం చేయడమే అవుతుంది. బిజెపి ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తోంది. తరువాత క్రిస్టియన్లు, ఆ తరువాత జైనులు, సిక్కులు, పార్శీలు ఇలా మైనార్టీలను దెబ్బ తీస్తూ పోవాలని చూస్తోంది. అయితే, ఇలాంటి విద్వేష, విభజన రాజకీయాలను భారత ప్రజలు ఎప్పుడూ సమర్థించరు. దేశ సమైక్యత, సమగ్రత, మత సామరస్యాలను కాపాడు కుంటారు. అందుకు పాల కుల కుట్రలను అప్రమత్తంగా ఎదుర్కోవాలి!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఎందుకోసం అస్పష్ట నైతిక నియమావళి?

ఈ మధ్య కేంద్ర ఆరోగ్య శాఖ, జీవ పరిశోధనలకు సంబంధించిన ఐ.సి.ఎం.ఆర్ తయారుచేసిన మార్గదర్శకాలను విడుదల చేసింది. వైద్య అవసరాల కోసం, పరిశోధనల కోసం సేకరించే కొన్ని జీవ పదార్థ నమూనాలు మిగిలిపోతూ ఉంటాయి. అవి ఎవరికి సంబంధించినవో ఒక్కోసారి తెలియకుండానే మిగిలిపోతాయి. చట్ట ప్రకారం, నిల్వ ఉంచాల్సినవి తప్ప మిగిలినవన్నీ పారవేస్తూ ఉంటారు. వీటిని వృధా కాకుండా తిరిగి కొత్త పరిశోధనలలో వాడటం కొంత చౌకగా, ఉపయోగకరంగా, ఉంటుంది. భవిష్యత్తు వైద్య అవసరాలకు సులువుగా ఉంటుంది. కొత్త పరిశోధనలకు, అవసరమయ్యే ప్రత్యేకతలు ఉండే నమూనాలను గుర్తించి తీసి పెడతారు. వ్యక్తిగతీకరింపబడిన వైద్య పరిశోధనలకూ, సరైన సమాచార సేకరణకూ, పాక్షికతలను సరిదిద్దుకోవడానికి ఈ నమూనాలు బాగా ఉపయోగపడతాయి. ఇది చౌకగా కూడా ఉంటుంది. అయితే దీని కోసం దయాగ్నస్టిక్స్ పరిశోధనా సంస్థలు ఆసుపత్రులతో ఒప్పందాలు చేసుకోవాల్సి ఉంటుంది. ఐ.సి.ఎం.ఆర్ అందుకు పాటించాల్సిన నైతిక నిబంధనావళిని తయారుచేసి, ఈ ఏడాది జూన్ 19న ప్రకటించింది. అయితే అమెరికా ఎఫ్.డి.ఏ నియంత్రణలతో పోలిస్తే ఇవి బలహీనంగా ఉన్నాయి. రోగుల హక్కులపై, ప్రైవసీపై, నమూనాలు ఇతరత్రా దుర్వినియోగం అయ్యే అవకాశాలపై, నైతిక అంశాల అంశాలపై ఇది ప్రభావం చూపుతుంది.



**అతిక్రమణకు చర్యలు లేవు :** ఐ.సి.ఎం.ఆర్ మార్గదర్శరాలపై ఉన్న విమర్శ ఏమంటే, తప్పు చేసిన వారిపై, దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు లేవు. జరిమానాలు లేవు. చట్టపరమైన శిక్షలు, ఆర్థిక పరిహారాలు లేనప్పుడు, కంపెనీలు నైతికాంశాలను పక్కన పెడతాయి. ఈ పరిశోధనల వల్ల వచ్చే ఉత్పత్తులను తక్కువ ధరలకు ఇస్తే చాలు అన్నట్టు అస్పష్టంగా చెప్పారు. దీన్ని కూడా కంపెనీలు ఎవరికి ఇష్టం వచ్చినట్టు వాళ్ళు వ్యాఖ్యానించుకొని, అమలు కాకుండా చేయవచ్చు. పరిశోధనా శాలలలో మిగిలిపోయిన జీవ పదార్థ నమూనాలను రెండోసారి కూడా పరిశోధనలకు వాడుకోవలసిన అవసరముందనే వాదన బలంగా ఉన్నా, ఆచరణలో చాలా జాగ్రత్తలు అవసరం. వ్యక్తులు తమ సొంత వైద్య అవసరాల కోసం నమూనాలను ప్రయోగశాలలకు ఇస్తారు. అయినప్పుడు వాటిని ఇతర ప్రయోజనాలకు వాడవచ్చునా? అనేది ఒక ముఖ్యమైన నైతిక ప్రశ్న. ఒక్కోసారి జీవ పదార్థ నమూనా ఎవరిదో తెలియని పరిస్థితి కూడా ఉంటుంది. భవిష్యత్తు పరిశోధనలకు ఉద్దేశించబడకుండా కూడా ఉండొచ్చు. అలాంటప్పుడు ఈ నమూనాలు ఉపయోగించే ఆసుపత్రులు, కంపెనీలు డేటా భద్రతకూ, పారదర్శకతకూ పూచి పడాల్సి ఉంటుంది. ఈ పరిశోధన ఫలితాల వల్ల రోగులకు ఖర్చు తగ్గేలా చూడాల్సిన బాధ్యత ఉంటుంది.

**సమస్యాత్మకం :** జీవ నమూనాలను పరిశోధనల కోసం రెండవసారి వాడొచ్చు అనేది అనేక సమస్యలకు కారణం కావచ్చు. పరిశోధనలలోనే లోటుపాట్లకు దారితీయొచ్చు. భవిష్యత్తు అవసరాలకు జీవ నమూనాలను అవసరానికి మించి ఎక్కువగా సేకరణ జరగొచ్చు. లేదా అవసరమైనదాని కంటే తక్కువగా వాడి మిగుల్చుకోవచ్చు. ఇటువంటివి జరగకుండా, నిరోధించాల్సి ఉంటుంది. ఏదైనా పరీక్షకు, ఎంత, పరిణామంలో జీవ పదార్థ నమూనా అవసరమవుతుందనేది ముందే నిర్ణయించుకోవాలి. అప్పటికప్పుడు కాకుండా, ముందే నిర్ణయించుకున్న మేరకు మాత్రమే తీసుకోవడం ఒక మంచి పద్ధతి. అయితే ఐ.సి.ఎం.ఆర్ మార్గదర్శకాలలో దీని గురించిన స్పష్టత లేదు. అట్లాగే వ్యక్తి శరీరంపై వ్యక్తికే పూర్తి అధికారం ఉంటుందనే భావన, వ్యక్తి సమాజ హితాన్ని కోరుకుంటాడనే భావన, న్యాయ భావన–నైతిక సూత్రాలకు పునాది అవుతుంది. వ్యక్తి ఇచ్చే సమ్మతి మొదటిసారి చేసే పరీక్షలకు మాత్రమే పరిమితం అవుతుంది. మిగిలిపోయిన నమూనాలపై, వీలైనంతవరకు మరోసారి సమ్మతి తీసుకోవడం, కష్టసాధ్యమైనా సరే అవసరమని అర్థం చేసుకోవాలి. ఇటువంటి నైతిక నియమావళిని పట్టించుకోకపోతే ఏమవుతుందనేది 'హేలా కణాల క్రమం' కథనంలో అర్థమవుతుంది. హెర్నెట్టా లాక్స్ అనే ఒక మహిళకు సంబంధించిన కణాలను, ఆమె అనుమతి లేకుండానే సంగ్రహించారు. ఆ కణాల నుండి అనేక కణాలను వరుస క్రమంలో, సృష్టిస్తూ పోయి అనేక పరిశోధనలు చేశారు. హేలా కణాలు బయో మెడికల్ రీసర్చ్‌లో చాలా విలువైన పాత్రనే నిర్వహించాయి. కానీ ఆ కణాల సొంతదారైన మహిళ సమ్మతి లేకపోవడం సమస్యగా మారింది. అట్లాగే వారసత్వం, రోగి హక్కులు, నష్ట పరిహారం లాంటి అనేక అంశాలు ముందుకు వచ్చాయి. అలాగే నూతన పరిశోధనలకు సంబంధించిన డేటా విషయంలో కూడా జాగ్రత్త వహించాలి. రహస్యంగా ఉండాల్సిన, వ్యక్తి గుర్తింపులు, సమూహాల గుర్తింపులు బహిరంగం కావడానికి జన్యు డాటాలో అవకాశం ఉంది. ఉత్తర అమెరికాలోని 'హవసుపాయి' అనే ఇండియన్ తెగ నుండి తీసుకున్న రక్త నమూనాల విషయంలో, కోర్టులలో జరిగిన పోరాటం చరిత్రకెక్కింది. ఆ తెగలోను, మరో తెగలోను డయాబెటిస్‌కు సంబంధించిన జన్యు అధ్యయనాలు జరిగాయి. మిగిలిపోయిన రక్త నమూనాలను అనేకసార్లు వాడి ఈ పరిశోధనలు చేశారు. అయితే అందుకు హవసుపాయి తెగ సమ్మతిని తీసుకోలేదు. ఈ పరిశోధన ఫలితాలు ప్రచురింపబడినప్పుడు, ఈ తెగవారు ప్రతిఘటించారు. ఇటువంటి నైతిక సంక్లిష్టతలు అనేకం ఉంటాయి. మొత్తం మీద ఐ.సి.ఎం.ఆర్ మార్గదర్శకాలు అస్పష్టంగా ఉన్నాయి. పరిశోధనలు చౌకగా జరిగినా, నియంత్రణలు పటిష్టంగా లేకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. లాభాల వేటలో, దుర్వినియోగానికి అవకాశం ఉంది. రోగుల హక్కులకే కాదు, పరిశోధనా ఫలితాలు రోగులకు అందుబాటు ధరలో ఉండాలంటే, గట్టి పర్యవేక్షణ అవసరం.

# తిన్నరేవు తలవాలె






రామన్నపల్లి అనే పల్లెటూరిలో సీతయ్య అనే రైతు కూలీ ఉన్నాడు. అతనికి ముగ్గురు పిల్లలు. ఒక కూతురు, ఇద్దరు కుమారులు. జమిందార్ల దగ్గర పొలం పనులు చేస్తూ, వారిచ్చిన కూలి డబ్బులతో కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సీతయ్య భార్య రాములమ్మ కూడా భర్తకు చేదోడుగా కూలి పనులకు వెళ్తుంటుంది. సీతయ్య తన కూతురికి పెళ్ళి చేయడానికి జమీందారు దగ్గర లక్ష రుపాయల అప్పు తీసుకున్నాడు. తను ఒక్కడే అంత అప్పు తీర్చలేనని, పదో తరగతి చదువుచున్న పెద్ద కుమారుడు రాజు చదువు మాన్పించాడు. చదువుపై ఎంతో మక్కువ ఉన్న రాజు, కుటుంబ ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకుని జమీందారు దగ్గర పొలం పనులు చేసేందుకు జీతగాడిగా చేరాడు. చిన్న కుమారుడు శివను మాత్రం చదివించారు. పది సంవత్సరాలు గడిచాయి. సీతయ్య, రాజులు కష్టపడి పనులు చేస్తూ జమిందారు అప్పు తీర్చారు. అదే ఊరిలో అరు ఎకరాల పొలాన్ని కొనుగోలు చేసి, వ్యవసాయం చేసుకునే స్థాయికి ఎదిగారు. రాజుకు లావణ్యతో పెళ్ళి జరిగింది. పెళ్ళి అయినప్పటికిని వేరు కాపురం పెట్టకుండా, ఉమ్మడి కుటుంబ బాగు కోసం కృషి చేసాడు రాజు. మరో పది సంవత్సరాలు గడిచాయి. సీతయ్య భూమి పది ఎకరాలు దాటింది. శివ బ్యాంకు ఆఫీసరు ఉద్యోగం వచ్చింది. శివకు పెద్దింటి అమ్మాయితో పెళ్ళి జరిగింది. సీతయ్య హొదా పెరిగింది. ఆ ఊరిలోనే ప్రముఖ వ్యక్తిగా పెద్దరికం వచ్చింది. చిన్న కుమారుడు శివ పట్టణంలో నివాసం. సీతయ్య, రాములమ్మకు పట్నవాసంపై ఆకర్షణ ఎక్కువైంది. ఊరుని విడిచిపెట్టి చిన్న కుమారుడి దగ్గరే ఉన్నారు. ఉమ్మడి కుటుంబాన్ని విడదీసి, భూమిని రెండు భాగాలు చేశారు. శివ తనకు వచ్చిన పొలాన్ని అమ్మేసి, ఆ డబ్బులతో పట్టణంలో వ్యాపారం మొదలుపెట్టాడు. వ్యాపారంలో లాభాలు వచ్చి కొన్ని రోజుల్లోనే శివ కోటీశ్వరుడయ్యాడు. మరోవైపు వ్యవసాయాన్ని నమ్ముకున్న రాజుకు కష్టాలు ప్రారంభమయ్యాయి. వరుస కరువు కారణంగా పంటలు పండ లేదు. ఎదిగిన పిల్లల చదువుల ఖర్చులు భారమయ్యాయి. కుటుంబ పోషణ కష్టతరమైనది. తన చదువు పదో తరగతితోనే ఆగిపోయింది. తనలా కాకుండా తన పిల్లలకు మంచి చదువు ఇవ్వాలి. చదువు కావాలంటే పొలం అమ్మాలి. కూలిపని చేసి కష్టపడి కొన్న పొలం అమ్మడానికి రాజుకు మనసు ఒప్పలేదు. ఏమి చేయాలో తోచడం లేదు. తల్లి దండ్రుల గౌరవం నిలబెట్టడం కోసం, తమ్ముని చదువుకోసం తను జీవితాన్నే త్యాగం చేసాడు. ఇప్పుడు తన పిల్లల చదువుకోసం తమ్ముడు సాయం చేస్తే బాగుండుననుకున్నాడు. భార్య అనారోగ్య నిమిత్తం ఖర్చుల కోసం రాజు ఆత్మాభిమానం చంపుకుని తమ్ముని వద్దకు వెళ్ళి 'శివ, పది వేలు ఉంటే ఇవ్వు, తర్వాత తిరిగి ఇస్తాను' అని అడగలేక అడిగాడు. దానికి శివ ఎక్కడ లేని కష్టాలు తనకే ఉన్నట్లు కట్టు కథలు అల్లి డబ్బులు లేవని చెప్పాడు. శివ కావాలని ఇవ్వడం లేదని రాజుకు అర్థమైనది. ఎంతటి ఆపద వచ్చినా తనకు చిరు సహాయం కూడా చేయరని తెలిసింది. రాజు ఆర్థిక పరిస్థితి చూసి శివ, సీతయ్య, రాములమ్మ ఏమాత్రం కనికరం చూపలేదు. ఎవరి దారి వారిదే అన్నట్లు ప్రవర్తించారు.

సాయం చేసే స్థితిలో ఉండి కూడా ఒక్క రూపాయి ఇవ్వకపోవడం రాజును భాధించింది. తల్లిదండ్రులు శివను ఒప్పించేందుకు ప్రయత్నం చేయక పోవడం రాజు మనసుని గాయపరిచింది. రాజు కుటుంబ పోషణకై పరాయి దేశం వలస వెళ్ళాడు. అక్కడ పగలు, రాత్రులు తేడా లేకుండా ఎదురైన ప్రతి పనిని చేసాడు. ఊరిలో రాజు భార్య లావణ్య కూలి పనులు చేసి, పిల్లలను పెంచింది. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. రాజు పొలాన్ని అమ్మకుండానే ఇద్దరి పిల్లలను ఉన్నత చదువులు చదివించాడు. పిల్లలిద్దరూ ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడినారు. తమ ఇద్దరు పిల్లలు పట్టణాల్లో ఉన్నప్పటికి రాజు, లావణ్య అదే పల్లెటూరిలో వ్యవసాయం చేస్తున్నారు. పిల్లలిద్దరూ సంపాదనప రులు కావడంతో రాజు కూడా ఇప్పుడు కోటీశ్వరుడయ్యాడు. అనుభవలేమి చేత వ్యాపారంలో దివాళా తీసిన శివ, విలాసాల కొరకు అప్పులు చేయసాగాడు. రోజు రోజుకు క్షీణిస్తున్న శివ ఆర్థిక పరిస్థితి చూసి తట్టుకోలేక సీతయ్య, రాములమ్మ తిరిగి రాజు దగ్గరకు వచ్చారు. వారిని సంతోషంతో స్వాగతించాడు. అప్పుల ఊబిలో కూరుకుపోయి, సర్వస్వం కోల్పోయిన శివకు ఆర్థిక సహకారం అందించి, మళ్ళీ ఎదిగేందుకు రాజు తోడ్పడ్డాడు. క్షమాపణలు చెప్పిన తమ్మునితో తిన్న రేవును ఎప్పుడూ మరవొద్దు అని హితబోధ చేశాడు.


# పెప్పర్ చికెన్ గ్రేవీ!



మాంసాహారం ఇష్టపడేవారికి ఎన్నో వెరైటీలు ఉన్నాయి. అయినా కూడా ఇంకా ఏదొక కొత్త వెరైటీ కావాలని కోరుకునేవాళ్లు చాలామందే ఉంటారు. అందుకే అలాంటివారి కోసం స్పైసీ పెప్పర్ చికెన్ గ్రేవీ ట్రై చేసి చూద్దాం.

కావాల్సిన పదార్థాలు:
చికెన్ – 500గ్రాములు
కొబ్బరినూనె –పావు కప్పు
పెద్ద ఉల్లిపాయలు –రెండు
పచ్చిమిర్చి – రెండు
అల్లం వెల్లుల్లి పేస్ట్ –2 టేబుల్ స్పూన్లు
టమోటాలు –రెండు పెద్దవి
పసుపు –టీస్పూన్
మిరియాలు– ఒక టీస్పూన్
గరం మసాలా–రెండు స్పూన్లు
ఉప్పు– రుచికి సరిపడా
కొత్తిమీర–గార్నిషింగ్‌కోసం
దాల్చినచెక్క– అంగుళం ముక్క

తయారీ విధానం:
చికెన్ బాగా కడిగి మూడొంతుల ఉడికించి పక్కనపెట్టాలి. ఒక పాత్ర తీసుకుని అందులో కొద్దిగా నూనె పోసి మసాలా దినుసులు అన్ని వేయించండి. పొడి చేసి పక్కన పెట్టుకోండి. ఉల్లిపాయలు బ్రౌన్ కలర్ వచ్చేవరకు వేయించండి. దీన్ని మసాల పొడితో కలిపి గ్రైండ్ చేసుకోవాలి. అదే పాత్రలో నూనె వేసి అందులో ఉల్లిపాయలు, మిరపకాయలు, బిర్యానీ ఆకు వేసి బ్రౌన్ కలర్లోకి వచ్చే వరకు వేయించాలి. తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయాలి. పచ్చివాసన పోయేవరకు వేయించి టమోటాలు కూడా వేసి మెత్తగా అయ్యే వరకు మగ్గించాలి. తర్వాత గ్రైండ్ చేసి పక్కన పెట్టిన మసాలా అందులో వేయాలి. ఇప్పుడు ఉప్పు, కారం, పసుపు వేసి నూనె పైకి తేలే వరకు వేయించాలి. ఇప్పుడు అందులో చికెన్ వేయాలి. నూనె బాగా తేలే వరకు కలిపాలి. గ్రేవీ దగ్గర పడేవరకు ఉంచి తర్వాత కొత్తిమీర వేసి గార్నిష్ చేసుకోవాలి. అంతే సింపు స్పైసి చికెన్ పెప్పర్ గ్రేవీ రెడీ. చపాతీతోపాటు తింటే రుచి అదిరిపోతుంది.




# ఇంట్లో ఈ మొక్కలు పెంచితే పరమశివుడు చాలా సంతోషిస్తాడట..!

భారతీయులు చెట్లను పంచభూతాలలో ఒక్కటిగా భావిస్తారు. అందుకనే చెట్లను కూడా దైవంతో సమానంగా పూజిస్తారు. త్రిమూర్తులలో ఒకరైన పరమేశ్వడిని లయకారుడు అని అంటారు. అన్నింటిని ఆయన తనలో లయం చేసుకుంటాడని అర్థం. పరమేశ్వరుడికి ప్రకృతి అంటే చాలా ఇష్టం. మరీ ముఖ్యంగా కొన్ని మొక్కలంటే పరమేశ్వరుడికి చాలా ప్రీతి. ఆ మొక్కలను ఇంట్లో పెంచితే పరమేశ్వరుడు సంతోషిస్తాడని శాస్త్రాలు చెబుతున్నాయి. మరీ ముఖ్యంగా శ్రావణ మాసంలో ఈ మొక్కలు నాటితే శివుడి అనుగ్రహం కలుగుతుందని, పరమేశ్వరుడు ప్రసన్నుడు అవుతాడని చెబుతారు. ఆ మొక్కలు ఏంటంటే..

**బిల్వపత్రం లేదా మారేడు :** శివుడికి రుద్రాభిషేకం చేసేటప్పుడు బిల్వపత్రాన్ని సమర్పిస్తారు. సాధారణ సమయాల్లో కూడా ఎలాంటి పూజా ద్రవ్యాలు లేకపోయినా బిల్వపత్రం సమర్పిస్తే చాలు శివుడు ప్రసన్నుడు అవుతాడు. శ్రావణమాసంలో బిల్వపత్రం మొక్కను నాటడం వల్ల శివుడు ప్రీతి చెందుతాడు అంట.



**శమీ వృక్షం :** శమీ వృక్షాన్నే జమ్మిచెట్టు అని కూడా పిలుస్తారు. పాండవులు వనవాసానికి వెళ్ళేముందు తమ ఆయుధాలను జమ్మిచెట్టు మీద భద్రపరిచారని పురాణం చెబుతోంది. అయితే ఈ జమ్మిచెట్టు ఆకులు కూడా శివుడికి చాలా ప్రీతి. ఈ మొక్కను నాటడం వల్ల శివుడు ప్రసన్నుడు అవుతాడు.

**ధాతుర మొక్క :** ఈ మొక్కకు కాయలులాగా ఉంటాయి. వీటికి ముల్లు ఉంటాయి. ఇది విషస్వభావం కలిగిన మొక్క. కానీ ఈ మొక్క పువ్వులను పరమ శివుడికి మాత్రమే సమర్పిస్తారు. ఈ మొక్క అంటే శివుడికి ప్రీతి అంట. ఈ మొక్కను ఇంట్లో నాటడం వల్ల పాజిటివ్ ఎనర్జీ పెరుగుతుందట. శత్రువుల పై విజయం సాదిస్తారట.

**జిల్లేడు :** రహదారుల పక్కన, గుడులలో విరివిగా కనిపించే జిల్లేడు మొక్కలకు పూచే పువ్వులను కేవలం పరమేశ్వరుడికి మాత్రమే సమర్పిస్తారు. జిల్లేడు మొక్కను ఇంట్లో నాటడం వల్ల సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని చెబుతారు.

**రుద్రాక్ష :** రుద్రాక్ష సాక్షాత్తూ ఆ పరమేశ్వరుడికి ప్రతిరూపంగా భావిస్తారు. ఈ మొక్క ఇంట్లో ఉంటే మానసిక ప్రశాంతతతో పాటూ పాజిటివ్ ఎనర్జీ కూడా ఆ ఇంట్లో ఉంటుందట.

**సంపంగి :** సంపంగి పువ్వులను చాలా రకాల పేర్లు ఉన్నాయి. అయితే శ్రావణ మాసంలో ఇంటికి వాయువ్య దిశలో చంపా మొక్కను నాటితే ఆ ఇంట్లో ధన ధాన్యాల కొరత ఉండదని చెబుతారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ ఆగస్టు/11/2024




www.viswamvoice.com

## గిరిజన సంపూర్ణ హక్కుల సాధనకు నినదించాలి

**పెదమల్లాపురంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం**





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివాసీ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి సంవత్సరం ఆగస్టు 9 న ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని 1994లో ఐక్య రాజ్య సమితి ప్రకటించింది. దీనిలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని వేళంగి, పెదమల్లాపురం, గౌరంపేట పంచాయతీల పరిధిలోని ఉప ప్రణాళికా ప్రాంతంలోని 16 గిరిజన గ్రామాల ప్రజలూ కలిసి పెదమల్లాపురం కేంద్రంగా ఆదివాసీ దినోత్సవాన్ని ఏటేటా క్రమం తప్పకుండా అడవి బిడ్డల సంస్కృతీ, సంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు.

ఈ శుక్రవారం కూడా స్థానిక రామాలయం సమీపంలోని స్వాతంత్ర్య సమర యోధుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు విగ్రహం వేదిక వద్ద నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి కొండ దొర, కోయ దొర, వేటగాడు, ఆదివాసీ తదితర గిరిజన సంప్రదాయ వేషధారణ రీతుల్లో ప్రజలు పిల్లలతో సహా డప్పు, డోలు, రుంజ వంటి సంగీత పరికరాల సంగీత, నృత్య, గానాలతో జన ప్రదర్శన నిర్వహిస్తూ వేడుక వేదిక వద్దకు చేరుకున్నారు. ఆదివాసీ హక్కుల పరి రక్షకుడు అల్లూరి స్మృత్యర్థం ఆయన ప్రతిమను పూల మాలలతో అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివాసీ సంప్రదాయక ఆకుపచ్చ వర్ణ పతాకాన్ని ఆత్మ విశ్వాసంతో సగౌరవంగా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. భారత దేశానికి స్వాతంత్ర దినోత్సవం ఎంతటి సమున్నత మైనదో ప్రపంచ ఆదివాసీ (హక్కుల పునరుద్ఘాటన) దినోత్సవం కూడా అంతటి ప్రాముఖ్య మైనదని వక్త శంఖవరం మాజీ జడ్పీటీసీ సభ్యురాలు బచ్చల గంగ పేర్కొన్నారు. భారతదేశ ప్రథమ పౌరురాలైన ద్రౌపది ముర్మ కూడా మన ఆదివాసి బిడ్డ కావడం మనకు గర్వకారణమని కొనియాడారు. మన భారత రాజ్యాంగం కల్పించిన హక్కులైన విద్యా, వైద్యం, సంక్షేమం వంటి అభివృద్ధి పథకాలను అందిపుచ్చు కోవాలని, ఉపయోగించు కోవాలని ప్రధాన ఉపాధ్యాయులు గాము వెంకట్రావు గిరిజన ప్రజలను ఉద్దేశించి పిలుపును ఇచ్చారు. గిజన హక్కులు, పరిరక్షణ కోసం గిరిజన నాయకులు ఓర్తా ముసలయ్య మాట్లాడుతూ ఈ వేడుక వేదికగా ప్రజల్లో చైతన్యం నింపుకుని, గిరిజనుల సంపూర్ణ హక్కులను సాధించు కోవాలని, గిరిజన సంపూర్ణ హక్కుల సాధనకు పోరాడుతూ నినదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెదమల్లాపురం గిరిజన ఉన్నత పాఠశాల, గిరిజన పంచాయతీ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గిరిజన నాయకులు కించి అప్పలకొండ, భూసరి బాలరాజు, జర్తా వెంకటరమణ, మాడెం లక్ష్మణరావు, జర్తా రాంబాబు, తరుం నాగేశ్వరరావు, బోడోజు సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వంవాయిస్ మీడియా ఎమ్.డి.కి ఘననివాళి

**నివాళులు అర్పించిన విశ్వం వాయిస్ టీమ్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మేనేజింగ్ డైరెక్టర్ ఖండవిల్లి రాజు అనారోగ్యం కారణంగా మృతి చెందడం బాధాకరమని సాటి విలేకర్లు వాపోయారు పత్రికా రంగంలో రారాజుగా మెలిగి ప్రజలకి అధికారులకి వారధిగా ఉంటూ అనేక సమస్యలుకి పరిష్కారం చూపే దిశగా వార్తలు రాసిన రాజు మరణం అనేక మందికి తీరని లోటని, నిత్యం అందరికీ అనేక సలహాలు సూచనలు ఇచ్చి మాకు మద్దతుగా నిలిచే రాజు మరణం మాకు తీరని లోటని భౌతికంగా దూరమైనప్పటికీ నిత్యం ఆయన రాసిన వార్తల రూపంలో ప్రజలు ఆయన్ని ఎన్నటికీ మర్చిపోలేరని ఆయన మృతి పట్ల ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు సాటి పత్రికా విలేకర్లు ఆయన పై ఉన్న అభిమానాన్ని మాటల రూపంలో చాటుకున్నారు.

## సాయిప్రియ సేవా సమితి వారి 107వ వారం అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ హోల్ సేల్ కిరాణా, జనరల్ స్టోర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 107 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11- 3 గంటల మధ్య మొత్తం 800 మందికి అన్నదానం చేసారు. పైన భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ టార్పాలిన్ టెంటుల క్రింద ఈ అన్నదానం నిర్విఘ్నంగా సాగింది. సమయానికి అన్నార్తుల క్షుద్బాధను తీర్చి సంతృప్తి పరచింది. దీంతో అన్నదానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, దుర్గాడకు చెందిన తోగర స్వామి, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.



## అల్లవరం కూటమిలో రగడ

**జనసేన నాయకులను పట్టించుకోని ఎమ్మెల్యే**

**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మగాంధీ కలలు కలలుగానే మిగిలిపోతున్నాయి. వివరాలు ఇలా ఉన్నాయి గ్రామ ప్రథమ పౌరురాలు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు మరియు మౌలిక వసతులు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో జరుగుతాయి. అయితే గోడితిప్ప గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జనసేన పార్టీకి చెందిన చిట్నీడి శ్రీదేవి శ్రీనివాస్‌ని ప్రజలందరూ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే టీడీపీ, బీజేపీ, జనసేన, ఉమ్మడి అభ్యర్థిగా అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అత్యధిక మెజారిటీతో గెలిపొందారు. ఇటీవలే వరదలు వచ్చిన కారణంగా గ్రామాల్లోకి వచ్చినపుడు గ్రామ సర్పంచ్‌కి సమాచారం ఇవ్వలేదు, దానితో ఎన్నికల్లో జనసేన నుంచి అధిక ఓట్లు వేయించి అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు గెలుపు కృషి కి పని చేశానని, జనసేన సర్పంచ్‌కి సమాచారం ఇవ్వకుండా టీడీపీ కార్యకర్తలకు సమాచారం ఇస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. శనివారం తన స్వగృహం వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. గోడితిప్పలో పశువులు దాన పంపిణీ కార్యక్రమం ఉన్నాదని నాకు సమాచారం లేదని టీడీపీ కార్యకర్తలకి సమాచారం ఇచ్చారని దానితో ఆ కార్యక్రమానికి ఈమె వెళ్లకపోవడం వల్ల పంపిణీ కార్యక్రమం జరగలేదని గ్రామ ప్రథమ పౌరురాలుకి సమాచారం ఇవ్వకుండా ఉంటే జనసేన పార్టీకి రాజీనామా చేస్తానని అన్నారు. అన్ని పార్టీ కలుపుకుని వెళ్ళవలసిన ఎమ్మెల్యే, జనసేన నాయకులని పట్టించుకోకపోవడం తో చాలా బాధ గా ఉందని, అమలాపురం ఎమ్మెల్యేగా ఒక్క టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తోనే గెలవలేదని, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు కలిసి ఎమ్మెల్యేగా గెలిపించుకున్నా మని అయినా జనసేన నాయ కులని కార్యకర్తలని పట్టించు కోవడం లేదని ఆమె అన్నారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం, మంత్రిగా ఉన్నారు కానీ జిల్లా స్థాయిలో కానీ, మండల స్థాయిలో కానీ జనసేన నాయకులకు, కార్యకర్తల కు గుర్తింపు ఇవ్వడం లేదని టీడీపీ వాళ్లకే గుర్తింపు ఇస్తున్నారని,ఇలా అయితే ఇంకా పార్టీలో కొనసాగడం చాలా ఇబ్బందిగా ఉందని ఇప్పటికయినా జనసేన అధిష్టానం స్పందించి జనసేన నాయ కులని కలుపుకుని వెళ్లేలా చూడాలని లేకుంటే రాజీనామా చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్ హెచ్చరించారు.

## ఎందరో స్వతంత్ర పోరాటయోధుల ఫలం భారత స్వాతంత్రం



**ఆపిల్ ప్లే స్కూల్‌లో త్రివర్ణ సంబరాలు**

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎందరో యోధులు స్వతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను పణంగా అర్పించారని తద్వారా నేటి భారత స్వతంత్రవాని ఏర్పడిందని మండపేట ఆపిల్ ప్లే స్కూల్ కరస్పాండెంట్ బలుసు ప్రజ్ఞ పేర్కొన్నారు. మండపేట బ్యాంక్ కాలని లోని ఆపిల్ ప్లే స్కూల్లో శనివారం స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చిన్నారులకు ఇండిపెండెన్స్ డే కు సంబంధించిన అవగాహన కల్పించే క్రమంలో మూడు రోజుల పాటు స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు కరస్పాం డెంట్ ప్రజ్ఞ తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది రోల్ ప్లే చేశారు. ఈ ప్రదర్శనలో పలు జాతీయ నాయ కుల మాస్కులతో వారు చేసిన పోరాటాలను అప్పటి చరిత్ర ఘట్టా లను కళ్ళకు కట్టినట్టు రూపకం ప్రదర్శించారు. చిన్నారులు ఎంతో ఆసక్తిగా స్వతంత్ర దినోత్సవ వేడుకల సంబరాలను వీక్షించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ప్రజ్ఞ మాట్లాడుతూ ఎందరో త్యాగాలు పోరాటాల ఫలితమే ప్రస్తుతం పీల్చే ఈ స్వేచ్ఛ వాయువులని పేర్కొ న్నారు. దేశ చరిత్రలో భాగమైన మహనీయుల దేశభక్తిని తమ చిన్నారులు మనసుల్లో నాటేందుకు తామి ప్రయత్నం చేశామ న్నారు. ఈనెల 15 వరకు ప్రతి రోజూ వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థులు చిన్నారులు ఆయా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు అవుతున్నారని పేర్కొన్నారు. చిన్నారుల మనసులు తెల్ల కాగితాల వంటివి అన్నారు. వారి మనసులో ఏదైతే నాటుతామో అదే వారి భవిష్యత్తులో ప్రతిబింబిస్తుందన్నారు. దేశ చరిత్ర స్వతంత్ర సమరయోధుల పోరాటపటిమ ను విద్యార్థులకు తెలియజేయడం స్కూల్ బాధ్యతగా పేర్కొన్నారు. చిన్న వయసులోని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఆటపాటలు రూపంలో ఈ కార్యక్రమాలు రూపొందించినట్లు తెలిపారు. తమ స్కూల్ విద్యార్థులను భవిష్యత్ జాతీయ కథానాయ కులుగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమానికి సహకరిస్తున్న విద్యార్థులు తల్లిదండ్రులకు ఆమె కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపిల్ స్కూల్ ఫౌండర్ గన్ని రంగారావు (రంగా మాస్టర్) గన్ని రాజిత్, లౌషిక,అనిత,సుప్రియ, హారిక,దేవ కుమారి తదితరులు పాల్గొన్నారు.


## భారత ప్రధాని మోడీ ని కలిసి ఎన్డీఏ కూటమికు ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు

**దశాబ్ధాల ఉద్యమ ఆశయం సామజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమే వర్గీకరణ**

**ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు మందకృష్ణ కృషి మరువలేనిది**

**ఈ కలయిక ఒక చారిత్రక ఘట్టం ఎన్ డి ఏ కూటమి జనసేన నాయకుడు పైడిమళ్ళ సతీష్ మాదిగ**







**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** 30 ఏళ్ల పోరాటా నికి మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష, మూడు దశాబ్ధాల ఉద్యమ ఆశయం, సామజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమైన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా ఉద్యమం విజయవంతం కావడానికి కేంద్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాల అండగా నిలిచిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీని ఎమ్మార్పీఎస్ అధినేత కలసి మందకృష్ణ మాదిగ కృతజ్ఞ తలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభు త్వానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో వర్గీకరణ జరగడం పట్ల ఆనందం వ్యక్తం తెలిపారు. ప్రధానమంత్రి తన ఛాంబర్ లో మందకృష్ణ మాదిగ కూర్చోబెట్టుకొని కూలంకషంగా అనేక విషయాలు మాట్లా డం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మందకృష్ణ మాదిగ ఆలింగనం చేసుకొని శు భాకాంక్షలు తెలిపారు. మాదిగ ప్రజల యొక్క ఆకాంక్ష నెరవేరిందుకు మోడీ సంతోషాన్ని వ్యక్తం తెలిపారు. నరేంద్ర మోడీ ఎంతో అనురాగంతో,ఆప్యాయంగా, ఆత్మీయంగా అలాగే ఎమ్మార్పీఎస్ ఉద్యమం పట్ల మాదిగ జాతిపై తనుకు ఉన్న ప్రేమను వ్యక్తపరచడం జరిగిందని ఎన్డీఏ కూటమి జనసేన పార్టీ నాయకుడు పైడిమళ్ళసతీష్ మాదిగ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు పైడిమళ్ళసతీష్ అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు.


## షేక్ బాబ్జి ఆధ్వర్యంలో ఘనంగా మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలు

**రెండు వందలు మందికి భోజనం ప్యాకెట్లు పంపిణీ**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగు సినిమా రంగానికి మహేష్ బాబు తిరుగులేని కథానాయకుడిని మండపేట మహేష్ బాబు అభిమానులు పేర్కొన్నారు. సూపర్ స్టార్ కృష్ణ తనయుడు ఘట్టమనేని మహేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో హీరో మహేష్ అభిమానులు స్థానిక కలవపువ్వుసెంటర్ వద్ద బాబ్జి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా బాబ్జి కేక్ కటింగ్ చేసి అభిమానులకు తినిపించారు. మహేష్ బాబు సేవ సమితి ప్రెసిడెంట్ షేక్ బాబ్జి,మాట్లాడుతూ సూపర్ స్టార్ కృష్ణ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మహేష్ జన్మదిన వేడుకలు నిర్వహించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.నేడు మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రెండు వందల భోజనం ప్యాకెట్లు రోడ్ల మీద నిరుపేదలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.తెలుగు సినీ పరిశ్రమలో సూపర్ స్టార్ కృష్ణ ఎన్నో పేరు ప్రఖ్యాతలు సాధించి అశేష అభిమానులని సంపాదించారని అంతే రీతిలో మహేష్ కు కూడా ప్రజల్లో తరగని ఆదరణ వుందన్నారు. చిత్ర పరిశ్రమలో ఘట్టమనేని వంశీయులకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. వైవిధ్యభరితమైన చిత్రాలలో నటిస్తూ అభిమానులను అలరిస్తున్న మహేష్ భవిష్యత్‌లో ఇంకా ఎన్నో మంచి చిత్రాలు నిర్మించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బాబ్జి, దుర్గారావు,నాగు, రమేష్, గోవిందు తదితరులు పాల్గున్నారు.

## ది అంబాజీపేట జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షునిగా బాబ్జి



**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి :** ది అంబాజీపేట జర్నలిస్ట్స్ అసోసియేషన్ (తాజా) అధ్యక్షునిగా పళ్ళ సూర్యప్రకాశరావు (బాబ్జి)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబాజీపేటలో తాజా ప్రెస్ క్లబ్ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా జిత్తుక రాంప్రసాద్, గౌరవ అధ్యక్షునిగా మద్దింశెట్టి శ్రీనివాస్, కోశాధికారిగా ఇసుకపూడి ప్రపుల్కుమార్, ఉపాధ్యక్షులుగా కోన సత్తిబాబు, గుత్తుల ఏడుకొండలు, జల్లి విక్టర్ కుమార్, సహాయ కార్యదర్శిగా దొమ్మేటి సోమేష్, సహాయ కోశాధికారిగా పేపకాయల రాజు, సభ్యులుగా మాలే వెంకట దుర్గాప్రసాద్, మహిపాల నాగరాజు, గోసంగి శ్రీనివాస్, ముఖ్య సలహాదారునిగా సీఎన్.మూర్తిలు ఎన్నికయ్యారు. ఈ నూతన కమిటీ రెండేళ్లపాటు పదవిలో కొనసాగుతారు. నూతన కమిటీ సభ్యులకు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో మెడికల్ కేంప్



విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం పట్టణం లోని తెలుగుదేశం పార్టీ ఆఫీసు వద్దఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివాసంశెట్టి శుభాష్ నిర్వహించిన మెడికల్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది. కపిలేశ్వరపురంకు చెందిన గుబ్బల సత్య భవాని అనే గృహిణి తన పాప లక్ష్మీ వెంకట దుర్గాశ్రీ మరియు వారి బాబు ఇద్దరు కవలలు వారిని వైద్య శిబిరానికి తీసుకురాగా మంత్రి సుభాష్ సమస్య తెలుసుకొని 15వేల రూపాయలు వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందించారు. చిన్నారులకు సంబంధించి మెరుగైన వైద్యాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. అలానే మెడికల్ క్యాంప్ కు వచ్చిన పట్టణంలోని గుబ్బల వారి పేటకు చెందిన చందాల దుర్గాప్రసాద్ చాలాకాలంగా ఊపిరితిత్తులు,ఆస్మా సమస్యతో బాధపడుతున్నారని మంత్రి సుభాష్ దృష్టికి



## నియోజకవర్గం ప్రజల ఆరోగ్యం విషయంలో మంత్రి సుభాష్ ఫోకస్

## ఆపద అంటే ఆర్థిక సాయం అందించడంలో ఆపద్బాంధవుడు మంత్రి సుభాష్

## అంగన్వాడి వర్కర్స్,డ్వాక్రా ఆర్పీలు,వీఏవోలు ఆధ్వర్యంలో అభినందన సభ

## జీతాలు యొక్క బకాయలు చెలించాలని మంత్రికి వినతి

రాగానే సమస్య తెలుసుకొని తక్షణమే తనవంతు సాయంగా పదివేల రూపాయలు వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందించారురామచంద్రపురం పట్టణం లోని లైన్స్ కళ్యాణ మండపంలో నియోజకవర్గ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు డ్వాక్రా ఆర్పీలు,వీఏవోలు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివాసంశెట్టి శుభాష్ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను,జీతాలు యొక్క బకాయిలు మంత్రికి తెలియజేశారు. వారి సమస్యల పట్ల మంత్రి అధికారులతో మాట్లాడి జీతాల బకాయిల గురించి మాట్లాడారు ఈ నెలాఖరులోగా వారి యొక్క సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది



# ఘనంగా నివాళులర్పించిన రాజకీయ నాయకులు, అభిమానులు, జర్నలిస్టులు

## విశ్వం వాయిస్ రాజు ఆదర్శప్రాయుడు

అమలాపురం ( విశ్వం వాయిస్ న్యూస్ ప్రతినిధి )
విశ్వం వాయిస్ మేనేజింగ్ డైరెక్టర్ ఖండవల్లి డేవిడ్ రాజు ఆదర్శప్రాయుడు, అందరివాడు అని పలువురు పాస్టర్లు అమలాపురంలో జిడియం చర్చిలో సంస్మరణ సభ ఆదరణ కూడిక , ఓదార్పు ప్రార్థనలో అన్నారు. శనివారం జరిగిన డేవిడ్ రాజు అలియాస్ విశ్వం వాయిస్ రాజు ఆదరణ కూడికలో రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ఈ లోకం శాశ్వతం కాదని ఈ లోకంలో పుట్టినప్పుడు ఏమి లేకుండా పుట్టామని కానీ మనం మరణించిన తర్వాత పరలోకానికి ఏమీ తీసుకు వెళ్ళమని కేవలం మంచి పనులు మాత్రమే మనతో వస్తాయని అన్నారు. మరణించిన తర్వాత ఆ వ్యక్తి చేసిన ఘనమైన పనులను చెప్పుకుంటారని అన్నారు. ప్రజలకు మంచి చేయడంలో రాజు ఎప్పుడు ముందుండేవాడని అన్నారు. బైబిలో మేతుసెల అనే వ్యక్తి 965 సంవత్సరాలు బ్రతికాడని ఆ తరువాత మనిషి ఆయుషు తగుకుంటూ వచ్చిందని అన్నారు. ఎంతకాలము జీవిస్తామో తెలియదు కానీ జీవించినంత కాలం దేవుని కొరకు నీటిగా, యదార్థంగా , పరిశుద్ధంగా బ్రతకాలని



అన్నారు. విశ్వం వాయిస్ చైర్మన్ కండవెల్లి సునీల్ సోదరులు డేవిడ్ రాజు అకాల మరణం పట్ల రాజు అభిమానులు, స్నేహితులు, కుటుంబీకులు రాజు చిత్రపటం వద్ద బావద్వేగంతో తమ స్నేహితులను కోల్పోయామని అన్నారు. మంచివాడు అందరివాడు అలాంటి ఇలాంటి వ్యక్తి దూరమైపోవడం తమ హృదయాలను కలిసి వేసిందని పలువురన్నారు. విశ్వంవాయిస్ రాజు అలియాస్ ఖండవెల్లి డేవిడ్ రాజు అంటే కోనసీమలో పాత్రికేయులకే కాదు అధికారులకు, రాజకీయ నాయకులకు కూడా బాగా సుపరిచితమైన వ్యక్తి రాజు.. మనసున్న మరాజు కష్టంలో , బాధలలో సమస్యలతో బాధపడుతున్న వారెవరైనా తన సహాయం కోరి వస్తే వారికి న్యాయం జరిగే వరకు, వారి వెంట ఒక బలమైన శక్తిగా ఖండవెల్లి రాజు నిలిచేవారు. అలాంటి వ్యక్తి అకస్మాత్తుగా హఠాన్మరణం చెందారనే విషయం, ఆయనను అభిమానించే ప్రతి గుండెను తీవ్రంగా వేసిందని అన్నారు. ఈ కార్యక్రమానికి పాస్టర్లు, రిపోర్టర్లు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.





## కార్మిక శాఖా మంత్రి సుభాష్‌కి ఆహ్వానం



జనవరి 4,5 తేదీల్లో హైదరాబాద్ హైటెక్స్ లో బిజినెస్ కాన్ఫరెన్స్ విశ్వం వాయిస్ న్యూస్ ఆప్తా క్యాటలిస్ట్ - గ్లోబల్ బిజినెస్ ఫోరమ్ ఆధ్వర్యంలో 2025 జనవరి 4,5 తేదీల్లో హైదరాబాద్ హైటెక్స్ లో జరిగే గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్ కు ఆహ్వానం పలికారు. శనివారం ఆప్తా బిజినెస్ ఫోరమ్ కాన్ఫరెన్స్ సెక్రటరీ నల్లం చంద్రశేఖర్ (యూఎస్ఏ) రామచంద్రాపురం ఎమ్మెల్యే కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ కలిసి ఆహ్వానం పలికారు. సుమారు పది కోట్ల వ్యయంతో,ప్రపంచ దేశాలలోని వేలాదిమంది వ్యాపార,వాణిజ్య, పారిశ్రామిక దిగ్గజాలతో జరగబోయే ఈ కార్యక్రమానికి ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశిష్ట అతిథులుగా రాబోతున్నారు అని నల్లం చంద్ర శేఖర్ వివరించారు. పదహారు సంవత్సరాల నుండి తమ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు,వితరణలు వివరించారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆదిత్య వాలంటీర్లచే క్లీన్ అండ్ గ్రీన్




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ కు చెందిన 50 మంది వాలంటీర్లు ఆర్టీసీ కాంప్లెక్స్ లో వ్యర్థపదార్థాలను తొలగించి ప్లాస్టిక్ ను ఏరివేసి 12 అడుగుల మొక్కలను నాటారు. రాజమండ్రి ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్.పి. గంగిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈకార్యక్రమం లో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ సుధాకర్ పట్నాయక్ ,డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్. వి .రమాదేవి,కె .మహేశ్వరి,పి. సాయి తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ షబ్నమ్ మాట్లాడుతూ డాక్టర్ నాగేశ్వరరావు ఎన్నో సేవా కార్యక్రమాలు తన వాలంటీర్లతో, రాజమహేంద్రవరం అంతటా చేస్తున్నారని,ఈ ఆర్టీసీకాంప్లెక్స్ లో కూడా ఎన్నోసార్లు పరిశుభ్రం చేసి మొక్కలు నాటి ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను తొలగించి,తమకు ఎంతో సహకారం తో చేయూత నిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్స్ నూ వాలంటీర్ల సేవలనూ ఆమె ప్రశంసించారు. ఆదిత్య విద్యా సంస్థలు వాలంటీర్లలో ఉన్న నిగూఢ మైన కళలను వెలికి తీయడమే కాకుండా, ఆధ్యాత్మిక ,సామాజిక సేవా తత్పరులుగా తీర్చిదిద్దడం ముదావహం అని ఆమె తెలిపారు. వారంలోని ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న వాలంటీర్లని, డా.జి.వి.ఎస్. నాగేశ్వరరావు తదితర ప్రోగ్రాం ఆఫీసర్లను, ప్రిన్సిపాల్స్ సిహెచ్. ఫణి కుమార్,ఎస్.కె.ఎన్.రెహమాన్, రామకృష్ణ ,చంద్రశేఖర్లు అభినందించారు.

## సేవాదళం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ల్లో క్విజ్ పోటీలు

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని సేవాదళం ఆద్వర్యంలో ఓడలరేవు, కొమరగిరిపట్నం, మరియు గోడిలంక హై స్కూల్స్ కి శుక్రవారం కొమరగిరిపట్నం జిల్లా పరిషత్ హై స్కూల్ లో జనరల్ నాలెడ్జ్ క్విజ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ మూడు స్కూల్స్ లలో ఓడలరేవు స్కూల్ నుండి రెండు టీమ్స్, గోడిలంక స్కూల్ నుండి రెండు టీమ్స్, కొమరగిరిపట్నం స్కూల్ నుండి రెండు టీమ్స్, కలిపి మొత్తం ఆరు టీమ్ లు పాల్గొనడం జరిగింది. ఈ క్విజ్ పోటీలు లో గోడిలంక హై స్కూల్ విద్యార్థులు మొదటి ప్రైజ్ సొంతం చేసుకోగా , ఓడలరేవు హై స్కూల్ రెండవ బహుమతి, కొమరగిరిపట్నం హై స్కూల్ కి యాక్టివ్ పార్టిసిపేట్ బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ క్విజ్ పోటీ కార్యక్రమానికి సహకరించిన సేవాదళం సభ్యులకి హై స్కూల్ సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి .రవి వర్మ, పి సత్తిపండు,టి మధు బాబు, ఏ . శ్రీరామ రాజు,టి . మధు, ఆర్. శ్రీనివాస్, టి శివ, ఎస్. ప్రసాద్, ఎమ్. గుప్తా, బి .వెంకటేష్, పి శ్రీనివాస్. తదితర సేవాదళం సభ్యులు, పలు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కేరళలోని వయనాడ్ నిరాశ్రయులను ఆదుకోండి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:కేరళలోని వయనాడ్ లో జరిగిన భారీ విపత్తు విదితమే వయనాడ్ లో జరిగిన ప్రాణనష్టం, ఆస్తి నష్టం తీర్చలేనిది. వయనాడ్ లో నిరాశ్రయులయిన వారికి, అక్కడ పేదవారికి సహాయం చేయడానికి సి.సి.యమ్. చారిటబుల్ ట్రస్టు, రాజమండ్రి ఆధ్వర్యంలో సహాయం చేయడానికి కేరళ వయనాడ్ వెళుతున్నారు. ఎవరైనా దాతలు ముందుకొచ్చి అవసరమైన మందులు, బట్టలు, దుప్పట్లు లేదా ఆర్థికంగా సహాయం చేయాలని ట్రస్టు చైర్మన్ డాక్టర్. ద్వారపూడి శ్రీను పిలుపు నిచ్చారు. దాతలు ట్రస్టు ట్రోల్ ఫ్రీ నెంబర్ 9912298474కి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు. లేదా 9912298474 నెంబరుకి ఫోన్ ఫే ద్వారా గాని,గోగుల్ ఫే ద్వారా గాని దాతలు సహాయం పంపించాలని డాక్టర్.ద్వారపూడి శ్రీను ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పాఠశాల కమిటీ చైర్మన్ గా మేడిశెట్టి



విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం విద్యాశాఖ అధికారుల ఆదేశాలు మేరకు రామచంద్రపురం మండలం తాళ్ళపొలంలో ప్రాథమికోన్నత పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నిక తల్లిదండ్రుల సమక్షంలో ప్రధానోపాధ్యాయుని ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా మేడిశెట్టి వీర వెంకట రమణ చైర్మన్ గా,సిగిరెడ్డి వరలక్ష్మి వైస్ చైర్మన్ గా పాఠశాల కమిటీ సభ్యులు అందరూ ఎన్నుకోవడం జరిగింది. అనంతరం తాళ్ళపొలం సర్పంచ్ కట్టా గోవిందు,ఎంపిటిసి సభ్యులు పంపన ఏడుకొండలు ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికైన వారు పాఠశాల విద్యాభివృద్ధికి మరియు పాఠశాల అభివృద్ధి కి పాటుపడాలని ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు తెలియజేశారు. ఎన్నికైన వారిని అభినందిస్తూ, సహకరించిన తల్లి తండ్రులకు ధన్యవాదాలు తెలిపారు .ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

# ఘనంగా శంకరం బాడి సుందరాచారి 110వ జయంతి నివాళి

అనకాపల్లి,విశ్వం వాయిస్ న్యూస్:స్థానిక అనకపల్లి పట్టణంలో గాంధీ బిసి సాంఘిక సంక్షేమ వసతి గృహం లో బ్రైట్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతం అయినటువంటి మా తెలుగుతల్లికీ మల్లెపూదండ గేయ రచయిత అయినటువంటి శంకరం బాడి సుందరా చారి జయంతి నీ ఘనం గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా సంస్థ కాళ్ళ శివ శంకర్ సంస్థ ప్రతినిధులు సాంఘిక సంక్షేమ వసతి గృహ నిర్వాహకులతో కలిసి సుందరా చారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. శివ శంకర్ మాట్లాడుతూ శంకరంబాడి సుందరాచారి గొప్ప దేశ భక్తుడు కవి రచయిత ఆదర్శవంతుడు గొప్ప సామాజికవేత్త అని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతం మా తెలుగు తల్లికి మల్లెపూదండను ఆయనే రచించారని ఈ గీతంలో మన ఆంధ్రప్రదేశ్ ఔనత్యాన్ని సంస్కృతి సాంప్రదాయాలు వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ గీతాన్ని రచించారని 1975 లోనే మన రాష్ట్ర ప్రభుత్వం ఈ గీతాన్ని మన రాష్ట్ర గీతంగా ప్రకటించినప్పటికీ సుందరా చారికి తగిన గుర్తింపుని ఇవ్వకపోవడం చాలా బాధా కరమని సుందరంఘనంగా శంకరం బాడి సుందరాచారి 110 వ జయంతి తేది 01.08.2024 స్థానిక అనకపల్లి పట్టణం గాంధీ నగరం లో గల బిసి సాంఘిక సంక్షేమ వసతి గృహం లో బ్రైట్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆద్వర్యం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గీతం అయినటువంటి మా తెలుగు తల్లికీ



మల్లెపూదండ గేయ రచయిత అయినటువంటి శంకరం బాడి సుందరా చారి జయంతి నీ ఘనం గా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో భాగంగా ముందుగా సంస్థ కాళ్ళ శివ శంకర్ సంస్థ ప్రతినిధులు సాంఘిక సంక్షేమ వసతి గృహ నిర్వాహకులతో కలిసి సుందరా చారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనం గా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అనంతరం ఆయన మాట్లాడుతూ శంకరంబాడు సుందర చారి గొప్ప దేశ భక్తుడు కవి రచయిత ఆదర్శ వంతుడు గొప్ప సామాజిక వేత్త అని ఆయన తెలిపేరు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీతమైనటువంటి మా తెలుగు తల్లికి మల్లెపూదండను ఆయనే రచించారని ఈ గీతంలో మన ఆంధ్రప్రదేశ్ ఔనత్యాన్ని సంస్కృతి సాంప్రదాయాలు వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ గీతాన్ని రచించారని 1975లోనే మన రాష్ట్ర ప్రభుత్వం ఈ గీతాన్ని మన రాష్ట్ర గీతంగా ప్రకటించినప్పటికీ సుందరా చారికి తగిన గుర్తింపుని ఇవ్వకపోవడం చాలా బాధాకరమని సుందరం బాడి తన పద్యాలు కవితలు రచనల ద్వారా తన దేశ భక్తిని సమాజం పట్ల తన బాధ్యతను చాటి చెప్పేరని కావున ఇటువంటి మహనీయులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన గుర్తింపును కల్పించడం తో పాటు నేటి తరానికి ఇటువంటి జీవిత చరిత్రలను తెలుసు కొనేలా తగు చర్యలను చేపట్టాలని ప్రతీ ఏటా ఈయన జయంతిని మ రాష్ట్ర ప్రభుత్వం వారోత్సవాలు గా నిర్వహించడం ద్వారా శంకరం బాడి సుందరాచారికీ తగిన గుర్తింపు తీసుకుని రావాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ వసతి గృహం వార్డెన్ సత్యనారాయణ మాట్లాడుతూ ఇటువంటి మహనీయుల జయంతులు సేవా కార్యక్రమాలు వృత్తి విద్యా శిక్షణలు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ సమాజం లో చైతన్యాన్ని తీసుకురావడంతో పాటు సమాజం పట్ల తన బాధ్యతను నిర్వహిస్తునటువంటి బ్రైట్ స్వచ్ఛంధ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కళ్ళ శివ శంకర్, సాంఘిక సంక్షేమ వార్డెన్ సత్యనారయణ ప్రతినిదులు బి.బి.వి ప్రసాద్,పి. వి.కిరణ్మయి,యేసు రెడ్డి, హాస్టల్ విద్యార్దులు తదితరులు పాల్గొనడం జరిగిం

# ప్రజల దృష్టి మళ్లించడానికే అంబేద్కర్ విగ్రహంపై దాడులు

**- విజయవాడలో అంబేద్కర్ విగ్రహంపై దాడికి నిరసనగా కొవ్వొత్తులు ర్యాలీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు - టిడిపి దాడులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారు**
**-అంబేద్కర్ విగ్రహ దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి.**
**- ఇప్పటికీ సిఎం, డిప్యూటీ సీఎం స్పందించకపోవడం దారుణం**
**- రాజమండ్రి పార్లమెంటు ఇన్చార్జిడాక్టర్ గూడూరి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:విజయవాడ నడిబొడ్డులోని అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం పై దాడికి పాల్పడడం చాలా దారుణమని, ఈ ఘటనను ప్రజాస్వామ్యవాదులంతా తీవ్రంగా ఖండించాలని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. ఈ సంఘటనపై ఎప్పటికీ సీఎం గాని డిప్యూటీ సీఎం గాని స్పందించక పోవడం మరింత దారుణమన్నారు. విజయవాడలో అంబేద్కర్ మహనీయుని విగ్రహ దాడికి పాల్పడిన ఘటనపై వైఎస్ఆర్సిపి శనివారం సాయంత్రం రాజమహేంద్రవరంలోని క్వారీ జంక్షన్లో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పై టిడిపి మూకలు దాడి చేశారని ఆరోపించారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కావస్తుందని అన్నారు. అలవు కాని హామీలు ఇచ్చి, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చారని అన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మళ్లించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. టిడిపి మూకల దాడులలో అనేకమంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రాణాలు పోగొట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టి రాష్ట్రపతికి మెమోరాండం ఇచ్చినట్లు తెలిపారు. అనపర్తి గ్రామంలో వైసీపీ నాయకుల ను కిడ్నాప్ చేసేందుకు ప్రయత్నించారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అధికారుల అండతో దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. విజయవాడ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరి ఇప్పటి వరకు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. టిడిపి మూకల దాడులను ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కా శ్రీనగేష్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయా లలో ఇంత దారుణమైన పాలన సాగడం ఇప్పటివరకు జరగలేదని అన్నారు. విజయవాడ అంబేద్కర్ విగ్రహం పై దాడిని ఖండిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పురందేశ్వరి స్పందించకపోవడం దారుణమని అన్నారు. దేశానికి స్వతంత్ర సిద్ధించింది ఆగస్టు నెలలోనే అని ఈ నెలలోనే అంబేద్కర్ విగ్రహం పై దాడి చేయడం దౌర్భాగ్యం అని చర్య అని అన్నారు. విజయవాడలో పైన అమ్మవారు కింద కమ్మవారు ఉంటారని అగ్రవర్ణ నాయకులు పేర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో బడుగు బలహీన వర్గాలకు స్థానం లేదా అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దాడిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరిలు ఖండించాలని అన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమిస్తామని హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి మాట్లాడుతూ విజయవాడలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పై దాడి అమానుషమని అన్నారు. దీనిని యావత్ ప్రజలు ఖండించాలని పిలుపు ఇచ్చారు. దాడికి నిరసనగా రాజమండ్రి క్వారీ మార్క్ సెంటర్లో కొవ్వొత్తుల ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విదేశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టి ఆయనకు గౌరవం ఇస్తుంటే రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దాడులకు పాల్పడిన సిగ్గుచేటని అన్నారు. టిడిపి నాయకులు అవసరమైతే 500 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టి గౌరవించాలి అంతేగాని ఆయనను అవమానించే విధంగా దాడి కి పాల్పడడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు కాటం రజనీకాంత్, వై ఎస్ ఆర్ సి పి నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, సాలా సావిత్రి, దాసి వెంకట్రావు, ఏపీ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కానుబోయిన సాగర్,బీసీ సెల్ నగర అధ్యక్షులు మజ్జి అప్పారావు, నాయకులు బిల్డర్ చిన్న, గణేష్, సాంబ,తిరగటి దుర్గా, బాల శ్రీధర్,కొమ్మోజు దుర్గారావు,గారా చంటిబాబు,ఎస్ కే ఖాన్అనంతలక్ష్మి,అనురాధ, కృష్ణవేణి, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు

## మండల ,జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని కోరిన ఓ ఒంటరి మహిళ



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామానికి చెందిన తలశిల దుర్గ అనే మహిళ ఆమె వేదనను విలేకరులకు తెలియజేస్తూ గత రెండు సంవత్సరాల నుండి కావాలనే ఉద్దేశపూర్వకంగా కక్ష సాధింపు చర్యగా తలశిల వెంకట నాగేశ్వరరావు అతని కుమారులు కలసి మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని, నా భర్త తలశిల గోపాలకృష్ణ గత మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించాడని, అప్పటినుండి నా ఇద్దరు పిల్లలను నేనే చదివించుకుంటున్నానని ఆమె తెలిపారు. తలశిల వెంకట నాగేశ్వరరావు అనే వ్యక్తికి చెందిన బిల్డింగును గత రెండేళ్లుగా భోజనం హోటల్కు అద్దెకి ఇచ్చి కావాలనే ఉద్దేశపూర్వకంగా వారు వాడిన అపరిశుభ్రమైన నీటిని,బాత్రూం నీటిని,వంటలలో మిగిలిన కుళ్ళిన వ్యర్థాలను నేను నివసించే ప్రదేశం స్థలంలోకి వచ్చేలా చేయడంతో దోమలు,ఈగలు అధిక సంఖ్యలో చేరి నేను నివసించే ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోందని, దాంతో నేను పలుమార్లు అనారోగ్యం భారిన పడటం జరిగిందని, పంచాయతీ అధికారులకు,గ్రామ పెద్దలకు తెలియజేసినా ఎటువంటి ప్రయోజనం లేకపోయిందని ఆమె కన్నీటి పర్యాంతమయ్యారు. నా ఇంటి చుట్టూ వెంకట నాగేశ్వరరావు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వారి మొబైల్స్ కు కనెక్ట్ చేసుకుని గ్రామస్తులకు చూపిస్తూ చులకన చేస్తూ సాటి మహిళనని కూడా చూడకుండా హేళన చేస్తున్నారని ఆమె కన్నీటి గాధను విలేకరులకు వినిపించారు. గత మూడు సంవత్సరాల నుండి నన్ను మానసిక ఒత్తిళ్ళుకు గురి చేస్తూ నేను ఎందుకు బతకాలనే విధంగా పలు రకాల హింసలకు గురిచేసున్న తలశిల వెంకట నాగేశ్వరరావు పై,అతని కుమారులపై,అతని బంధువులపై జిల్లా హోమ్ మినిస్టర్,జిల్లా కలెక్టర్,డి ఎల్ పి ఓ,ఈవోపీఆర్డీ,మండల అధికారులు,మహిళా సంఘాలు,ప్రజాసంఘాలు తక్షణమే స్పందించి పూర్తి పరిశీలన చేపట్టి నాకు న్యాయం చేయాలని కోరుతున్నానని అన్నారు.

## మోడరన్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి సుభాష్




విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం మోడరన్ జూనియర్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం విజయ్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అధితిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మోడరన్ జూనియర్ కాలేజీ స్టాఫ్ ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ యువత స్పష్టమైన లక్ష్యం కలిగి ఉండాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలని స్పష్టం చేసారు. విద్యార్థులకు ఉన్నత భవిష్యత్ కలుగజేసే ఆశయంతో మోడరన్ విద్యాసంస్థలను నిర్వహిస్తున్న జి.వి.రావు ఆదర్శప్రాయుడని అభినందించారు. అలాగే రామచంద్రపురం మునిసిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులు మరో ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన మెరిట్ విద్యార్థులకు కమిషనర్ ప్రోత్సాహక బహుమతులు అందజేసారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ గురువు సాక్షాత్తు పర బ్రహ్మ స్వరూపం అని, అలాగే తల్లిదండ్రులు దైవ సమానులు అని విద్యార్థులకు హితవు పలికారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులను రాష్ట్ర స్థాయి ర్యాంకర్స్ గా తీర్చిదిద్దుతున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి.రావు కృషి అభినందనీయం అని పేర్కొన్నారు. అనంతరం జి.వి.రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నతమైన అత్యుత్తమ ప్రమాణాలతో అందజేయడానికి మోడరన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కమీషనర్ శ్రీనివాసులకు మోడరన్ ఫౌండేషన్ తరపున ప్రజాహిత పురస్కారం అందజేసారు. ఇంటర్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులతో ఉన్న క్రియేటివ్ స్కిల్స్ పెంపొందించుటకు ఈ కార్యక్రమాలు ప్రతీ సంవత్సరం క్రమం తప్పకుండ నిర్వహిస్తున్నామని తెలిపారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులకు ఆటవిడుపుగా ఇటువంటి ఫ్రెషర్స్ డే వేడుకలు దోహదం చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ అకడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి,మోడరన్ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి.హెచ్.శ్రీనివాస్,మోడరన్ కాలేజీ స్టాఫ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచులు, కార్యదర్శులకు తాజాగా శిక్షణ




శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు అందరికీ రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యాచరణ ప్రణాళికపై ప్రభుత్వం తాజాగా శిక్షణను ఇస్తున్నది. మూడు రోజుల పాటు రోజుకు రెండు దఫాలుగా ఉదయం, మధ్యాహ్నం పూటల్లో ఇచ్చే ఈ శిక్షణకు మండలంలో జరిగే శిక్షణకు ఆ పరిధిలోని సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రేడ్ -1 నుంచి ఐదు వరకు ఉన్న వారందరూ తప్పక హాజరు కావాల్సి ఉంది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నకు సంబంధించి 12 నుంచి 14 తేదీ వరకు వరుసగా మూడు రోజుల పాటు శంఖవరంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఈ శిక్షణ జరుగ నున్నది. గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలు 2024-2025 సంబంధించిన ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని శిక్షకులు వివరిస్తారు. ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి వివిధ గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు, గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టాల్సిన పనులను రూపొందించు కోవాలని, జిపిడిపి (గ్రామ పంచాయతీ డెవలప్ మెంట్ ప్లాన్) ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరిస్తారు. గ్రామాల్లో కొత్తగా లేఅవుట్ల ఏర్పాటుకు అమల్లో ఉన్న నిబంధనలతోపాటు పరిపాలనకు సంబంధించిన ఆరు అంశాలపై, ఇంకా పలు అంశాలపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు వివరిస్తారు.

## పశ్చిమ గోనగూడెంలో మంచినీటి బోరుకు శంకుస్థాప.



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని పశ్చిమ గోనగూడెం గ్రామానికి మంచినీటి బోరుకు శనివారం సర్పంచ్ రొంగల దేవిక శ్రీనివాస్ దండు జయప్రద జయ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. గోనగూడెం గ్రామంలో గ్రామస్తులు తాగునీటికి మంచినీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో సత్యసాయి మంచినీరు ప్రజలకు సక్రమంగా రాకపోవడంతో ఉప్పు నీటితోనే కాలం వెళ్ళదీస్తున్నారు. శనివారం దండు జయప్రద జయ కుమార్ దంపతులు తమ పొలంలో గ్రామస్తుల తాగునీటి కోసం బోర్ కొట్టుకోవడానికి అనుమతి ఇవ్వడంతో శనివారం రొంగల, దండు దంపతుల ఆధ్వర్యంలో బోరుకు శ్రీకారం చుట్టారు. దండు దంపతులను మాజీ సర్పంచ్ కుచ్చు చెల్లారావు, మాజీ ఎంపీటీసీ కొయ్యే సామ్యూల్, మారిశెట్టి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి రాయిపాటి సత్యనారాయణ, బత్తిన సూరిబాబు, పశ్చిమ గోనగుడెం గ్రామస్తులు తదితరులు అభినందించారు.

## తలెత్తుకొని గౌరవంగా జాతీయ జెండాను ఆవిష్కరిస్తాం

**- దేవిక శ్రీనివాస్.**
**- పవన్ నిర్ణయం హర్షణీయం.**
**- జెండా ఎగరేద్దాం ఐక్యతను చాటుదాం.**



కోరుకొండ ఆగస్టు 10 (గోదావరి విలేఖరి) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మాత్యులు కొణిదాల పవన్ కళ్యాణ్ స్వాతంత్ర దినోత్సవాన్ని గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గం తలెత్తుకొని సగౌరవంగా నిర్వహించడానికి తీసుకున్న నిర్ణయం హర్షణీయమని పశ్చిమ గోనగూడెం సర్పంచ్ రొంగల దేవిక శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆమె విశ్వం వాయిస్ న్యూస్ విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాల నుండి గత ప్రభుత్వాలు పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశాయని, పంచాయతీలో ఏ కార్యక్రమం చేపట్టాలన్న ఒక వైపు పంచాయతీల్లో నిధుల లేమి,మరోవైపు సర్పంచుల జేబులకు చిల్లులు పడడంతో ప్రభుత్వ కార్యక్రమాలు నామమాత్రంగా నిర్వహించేవారన్నారు. ఇక స్వాతంత్ర దినోత్సవం రోజున పదిమంది పిల్లల్ని పది మంది పెద్దలని పిలిచి కార్యక్రమం చేయడానికి వెనకడుగు వేసే వాళ్ళమన్నారు. పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ నిర్ణయంతో గ్రామాల్లో సర్పంచులు ఊరంతా పిలిచి స్వాతంత్ర వేడుకలను పిల్లలు పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి చాలా భరోసాగా ఉందన్నారు. పవన్ ఈ నిర్ణయాన్ని సత్వరమే అమలు చేసి ఎన్డీయో ఆధ్వర్యంలో మొదటిసారిగా జరుగుతున్న స్వాతంత్ర వేడుకలు ప్రస్తుత పాలకవర్గం గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. స్వాతంత్ర వేడుకలకు మైనర్ పంచాయతీలకు 10 వేలు,మేజర్ పంచాయతీలకు 25 వేలు ప్రకటించడం పట్ల పవన్ కు దేశం పట్ల ఉన్న చిత్తశుద్ధి అవగతం అవుతుందన్నారు. ఈ ఆదేశాలు కాగితాలకే పరిమితం కాకుండా కార్యాచరణలో ముందడుగు వేయాలన్నారు. అదేవిధంగా మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు అన్ని కార్యాలయాల పైన అందరి గృహాల పైన జాతీయ జెండా ఆవిష్కరించి భారతీయుల ఐక్యతను చాటాలన్నారు.

## ఘనంగా సీనియర్ విలేకరి ఆర్కే జన్మదిన వేడుకలు

- రాష్ట్ర మంత్రి కందులు దుర్గేష్ తో పాటు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు జిల్లా సీనియర్ ఫోటోగ్రాఫర్ ,ఏ సిటీ స్టాఫ్ రిపోర్టర్, కే టి వి చైర్మన్ సీనియర్ విలేకరి ఆర్కె (రామకృష్ణ) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ రామకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆంధ్రసింహం సీనియర్ విలేఖరి సోమరాజు ఆధ్వర్యంలో రాజమండ్రి లోని ప్రముఖ హొటల్లో రామకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విలేకరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజమండ్రి ప్రెస్ ప్రెస్ క్లబ్లో క్రైస్తవ సంఘాల నాయకులు ఆర్కే జన్మదిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరి గోధూళి దినపత్రిక ఎడిటర్ దుమ్ముల అబ్రహం లింకన్,ఏబీసీ ఛానల్ సిఈ ఓ అత్తులూరి కిషోర్, ప్రముఖ సీనియర్ విలేకరి కొత్తపల్లి సుబ్బారావు, విశ్వంవాయిస్ స్టాఫ్ రిపోర్టర్ కుడెల్లి రత్నకిషోర్,ఆర్ టి వి ఛానల్ స్టాఫ్ కెమెరామెన్ బాలు తదితరులు పాల్గొన్నారు.



## సెంట్రల్ జోన్ డిఎస్పిని కలిసిన గన్ని,కాశి



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: సెంట్రల్ జోన్ డిఎస్పిగా బాధ్యతలు చేపట్టిన కె రమేష్ బాబును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు మొక్క అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సెంట్రల్ జోన్ పరిధిలో శాంతి భద్రతలు,ట్రాఫిక్,నేరాల విషయమై చర్చించుకున్నారు.

## దిశ డీఎస్పీ బాధ్యతల స్వీకరణ



కంబాలచెరువు (రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరం దిశ డీఎస్పీగా కడలి వెంకటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల పోలీసుశాఖలో జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా వెంకటేశ్వరరావు దిశ డీఎస్పీగా నియమితులయ్యారు. బాధ్యతలు స్వీకరించిన డీఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయానికి చేరుకుని ఎస్పీ డి.నరసింహాకిశోర్ను మర్యాద పూర్వకంగా కలిశారు. కుమారదేవంలో గోదావరి ఒడ్డున కూలిపోయిన భారీ వృక్షాన్ని తిరిగి చిగురింపజేసేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. రాజమహేంద్రవరానికి చెందిన రోటరీక్లబ్ సౌజన్యంతో కెమికల్ ట్రీట్మెంటు విధానంలో పునజ్జీవం పోసేందుకు ప్రయత్నం చేస్తున్నారు. శుక్రవారం తల్లివేరుని శుభ్రం చేసి దానిపై పలు రకాల రసాయనాలు స్ప్రే చేయించారు. రోటరీక్లబ్ ప్రతినిధి రేఖపల్లి దుర్గాప్రసాద్ వృక్ష శాస్త్ర నిపుణుల పర్యవేక్షణలో పనులు ప్రారంభించారు. నలభై నుంచి నలభై ఐదు రోజుల్లో మళ్లీ చెట్టు చిగురిస్తుందన్నారు. విద్యతోనే గిరిజనులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి అన్నారు. మండలంలోని పాండవులపాలెం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జెండాను ఆవిష్కరించి కొమరం భీమ్, జాతీయ నేతల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆదివాసీలు గిరిజన సాంస్కృతిక, సంప్రదాయ నృత్యాలు, ఇతర ప్రదర్శనలు చేశారు. సబ్ ప్లాన్ ఏరియాను రంపచోడవరం ఐటీడీఏలో చేర్చాలని గిరిజనులు కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ గిరిజనులు సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలన్నారు.

# రేషన్ బండికి బ్రేకులు



రాజమహేంద్రవరం ప్రతినిధిరేషన్ బండికి బ్రేకులు పడనున్నాయా..? అంటే ఔననే సమాధానం వినిపిస్తోంది. ఇంటింటికీ రేషన్ పంపిణీపై నీలి నీడలు కమ్ముకోనున్నాయనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇటీవల జిల్లాల కలెక్టర్లతో జరిగిన సమావేశంలో వచ్చే నెల నుంచి మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ (ఎండియు) వాహనాలను నిలిపివేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన విషయం విదితమే. ఇంటి వద్దనే సరుకులు అందించాలని లక్ష్యంగా గత ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పంపిణీ ప్రక్రియ చేపట్టిన విషయం విదితమే. మొబైల్ డిస్పెన్సరీ యూనిట్ (ఎండియు) వాహనాల ద్వారా రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని 2021, మార్చి నుంచి ప్రారంభమైంది. జిల్లాలో 364 మంది ఎండియు ఆపరేటర్లు, హెల్పర్లను నియమించారు. ఒక్కో వాహనానికి రూ.21 వేలు అందిస్తున్నారు. ఇందులో హెల్పర్‌కు రూ.3 వేలు కలిపి ఇచ్చారు. ఈ వాహనాల ద్వారా రెండు మూడు డిపోల పరిధిలోని కార్డుదారులకు నిత్యావసర సరుకులను అందించారు. జిల్లాలో 5,73,000 మంది తెల్లకార్డు దారులు ఉన్నారు. 871 రేషన్ డిపోల పరిధిలో ఎండియు వెహికల్స్ ద్వారా లబ్ధిదారులకు పంపిణీ జరుగుతుంది. ఒక్కొక్క కార్డుదారుడికీ బియ్యంతో పాటు కందిపప్పు పంచదార, గోధుమ పిండి అందించాల్సి ఉంది. నిత్యావసర సరుకులను పూర్తిస్థాయిలో పంపిణీ చేసి ఈ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని ఆ శాఖ మంత్రి ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. అయితే ఇప్పటికీ కేవలం బియ్యం పంపిణీకే పరిమితమయ్యారు. తాజాగా వాహనాల ద్వారా పంపిణీపైనా భిన్నమైన ప్రకటనలు చేయటంతో ఎండియు ఆపరేటర్లతో పాటు, లబ్ధిదారుల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాలోని 5 ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ డిపోలకు, రేషన్‌డిపోల నుంచి ఎండియు వాహనాల ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేపడుతోంది. గడిచిన ఐదేళ్లలో ఎండియూ ఆపరేటర్లు, హెల్పర్లు దీన్ని జీవనాధారంగా ఉపాధి పొందుతున్నారు. ప్రభుత్వం ఎండియు వాహనాలను నిలిపివేస్తే సుమారు 728 మంది ఆపరేటర్లు, హెల్పర్ల భవిష్యత్తు ప్రశ్నార్థకం కానుంది. వారి జీవనాచారం దూరమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెహికల్స్‌కు సంబంధించి ఫైనాన్స్ బకాయిలు ఇప్పటికీ ఉన్నాయి. వాటిపై ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. రేషన్ దుకాణాలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునేందుకు గతలోఅనేక ఇబ్బందులు ఎదరైన విషయం విదితమే. ప్రజలకు ఉపయోగపడే విధంగా వ్యవస్థను మరింత సరళతరం చేయాల్సిన పాలకులు భిన్నంగా వ్యవహరించడం తగదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రేషన్ డిపోల ఎదుట గంటల తరబడి క్యూలో నిల్చోవాల్సిన పరిస్థితి ఏర్పడితే వృద్ధులు, దివ్యాంగులు, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారికి ఇబ్బందులు తప్పేలా లేవు. దీంతో ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచించాలని లబ్ధిదారులు, ఎండియు వాహన డ్రైవర్లు, హెల్పర్లు కోరుతున్నారు. తమకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ నీచ రాజకీయం

## - విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు మార్చి జగన్ తన పేరు పెట్టుకున్నపుడు వైసీపీ దళిత నేతలు ఎందుకు నోరు మెదపలేదు?




రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:విజయవాడ అంబేద్కర్ స్మృతి వనంలోని అంబేద్కర్ విగ్రహానికి ఉన్న జగన్ పేరును ఎవరో ఆగంతకులు తొలగిస్తే నానా యాగీ చేస్తున్న వైసీపీ నేతలు నాడు విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు మార్చి జగన్ తన పేరు పెట్టుకుంటే ఎందుకు నోరు మెదపలేదని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి, జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు దారా ఏసురత్నం విమర్శించారు. శనివారం రాజమహేంద్రవరం దేవి చౌక్ లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ విజయవాడలో అంబేద్కర్ విగ్రహానికి ఉన్న జగన్ పేరును అర్ధరాత్రి ఎవరో ఆగంతకులు తొలగిస్తే వైసీపీ నేతలు సిగ్గులేకుండా రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ విగ్రహంపై చిన్న గీత కూడా పడలేదని , కానీ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేయటం సిగ్గుచేటని అన్నారు. అంబేద్కర్ విగ్రహానికి ఏమాత్రం చిన్న గీత పడినా చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సంఘటనను ఎన్ డి ఏ ప్రభుత్వానికి ఆపాదించటం సరికాదని అన్నారు. దీనికి ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని వివరించారు. ఎన్ డి ఏ ప్రభుత్వంపై బురద చల్లే పనులు మానుకోవాలని హితువు పలికారు. వైసీపీలో దళిత మంత్రులు 5 ఏళ్లు అధికారంలో ఉండి ఎప్పుడూ జగన్ మెప్పు కోసం పాకులాడటం తప్ప దళితులకు చేసిందేంటని ప్రశ్నించారు. నాడు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేసిన మేరుగ నాగార్జున, విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆదిమూలపు సురేష్ ఏం ఒరగబెట్టారని ప్రశ్నించారు. జాతి ప్రయోజనాలు పక్కన పెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడే వారిని జాతి క్షమించదని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు పెట్టారని దళితుల్ని, గిరిజనుల్ని జగన్ దారుణంగా మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించే కుట్రలో భాగమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఉన్న పేర్లను ధ్వంసం చేయడం అన్నారు. గత ప్రభుత్వ పాలనలో దళితుల పట్ల కపట ప్రేమను చూపించాడే తప్ప ఏనాడు దళితులకు న్యాయం చేయలేదని అన్నారు. డాక్టర్ సుధాకర్, జడ్జి రామకృష్ణ వరప్రసాద్ తదితరులపై దాడి జరిగినప్పుడు కనీసం నోరు విప్పని వారు అంబేద్కర్ కోసం మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇది దళితులను రెచ్చగొట్టి రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం వాటిల్లే విధంగా చేయడమే తన లక్ష్యం గా పనిచేస్తున్నరని అన్నారు .దళితులకు ఉపయోగపడే 27 పథకాలను రద్దుచేసి ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం చేసి సబ్ ప్లాన్ నిధులను నవరత్నాలకు దారి మళ్లించినప్పుడు దళితులు ఎవరు కనపడలేదా అని ప్రశ్నించారు.ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే రాష్ట్రంలో గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టే చర్యలు తీసుకుంటున్న సమయంలో అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ , లోకేష్ బాబు చర్యలు చేపడుతుంటే దీనికి కేంద్రం తోడై రాష్ట్రానికి నిధులను వెచ్చిస్తుంటే చూడలేక ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని అన్నారు.ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని ,మీ నియంత పాలనకు మీ నికృష్ట శ్రేష్టలకు శరమ గీతం పాడి ప్రతిపక్షానికి కూడా నోచుకోని విధంగా పక్కన పెట్టిన ఇంకా జ్ఞానోదయం కాకపోవడం జగన్ అవివేకానికి నాంది అని అన్నారు. ఇలాంటి కుట్రలు కుతంత్రాలు చేసే ఆలోచనలు మానుకోవాలని దారా ఏసురత్నం హితవు పలికారు. అంబేద్కర్ విగ్రహానికి చిన్న గీతపడిన సహించేది లేదని,చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

# ఆరోగ్యానికి, ఉల్లాసానికి క్రీడలు దోహదం

–రాజమహేంద్రవరంయువతలో క్రమశిక్షణ మానసిక ఉల్లాసానికి శారీరక ఆరోగ్యానికి క్రీడలు ఎంతో తోడ్పాటునిస్తాయని పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పోలీస్ గ్రౌండ్‌లో రెవెన్యూ, పోలీస్, పురపాలక శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత నిర్మాణాత్మకమైన కార్యక్రమాల్లో పాల్గొంటూ క్రమశిక్షణతో జీవితాన్ని ఆచరణ సాధ్యమయ్యేలా మలుచుకోవాలన్నారు. బాలాజీ వారి సహచర మిత్రులు మంచి టోర్నమెంట్‌ను పెట్టినందుకు వారిని అభినందించారు. తొలి నుంచి కవులకు కళాకారులతో పాటు క్రీడాకారులకూ రాజమహేంద్రవరం పేరుగాంచిందన్నారు. ఇక్కడి నుంచి అనేకమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో పాల్గొని రాష్ట్రానికి మంచి పేరు తీసుకు వచ్చారన్నారు. యువత శారీరక దారుఢ్యం, మానసిక



ఆరోగ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ఎల్.చెంచిరెడ్డి, ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# యుటిఎఫ్ పతాక ఆవిష్కరణ



ఉండ్రాజవరం (తూర్పు గోదావరి) : అధ్యయనం, అధ్యపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా, హక్కులు, బాధ్యతలు రెండు నేత్రాలు గా యు టి ఎఫ్ పనిచేస్తుందని యు టి ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా సహధ్యక్షులు ఐ రాంబాబు అన్నారు. యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం, 50 వసంతాల వేడుక సందర్భంగా శనివారం మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పతాక ఆవిష్కరణ చేసి మాట్లాడారు. ఒకవైపు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూనే, మరోవైపు పాఠశాలల పరిరక్షణకు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు, సమాజంతో కలిసి కృషి చేస్తుందన్నారు. విద్యార్థుల కోసం పదవ తరగతి టెస్ట్ పేపర్లు అనుభవజ్ఞుల తో తయారు చేయించి, అందుబాటు ధరలో అందిస్తోందనీ, అనేక సామాజిక ఉద్యమాలలో భాగస్వామి గా ఉన్న యుటీఎఫ్ సభ్యత్వం ఉపాధ్యాయులకు గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఉండ్రాజవరం మండల అధ్యక్షులు ఎస్.లక్ష్మీ నారాయణ, సహధ్యక్షులు ఎం.వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శి శ్రీ బి.రామారావు, సి పి ఎస్ మండల కన్వీనర్ ఎస్.కె.మీరాసాహెబ్, మండల సీనియర్ కార్యకర్త బి.శ్రీనివాస్, ఉండ్రాజవరం పాఠశాల అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు కె యస్ కె మాణిక్యాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యదేవా నర్సరీలో హర్ ఘర్ తిరంగా

కడియం : మండలంలోని కడియపులంక శ్రీ సత్యదేవా నర్సరీ( చంటి) నందు ఆహ్లాదకర వాతావరణం, పచ్చని మొక్కల మధ్య శనివారం మూడు రంగుల మువ్వన్నెల జెండాని ఎగుర వేసి హర్ గర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా పర్యాటక శాఖ అధికారి పోసిన వెంకట చలం, జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి సుజాత, జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దుర్గేష్ లు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ కె.పోసిబాబు ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, మండల ఉద్యాన అధికారి డి.సుదీర్ కుమార్, నర్సరీ అసోసియేషన్ మల్లు పోలరాజు, గ్రామ సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, సత్యదేవా నర్సరీ అధినేతలు పుల్లా సత్యనారాయణ, పుల్లా ఆంజనేయులు, పుల్లా రాజశేఖర్ లతో కలిసి పతాక ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో వివిధ నర్సరీల అధినేతలు, మార్గాని సత్యనారాయణ, గట్టి సుబ్బారావు, మార్గాని ఏడుకొండలు, తిరుమలశెట్టి శ్రీను, మండల సర్వేయర్ లక్ష్మణ్ పంచాయతీ, సచివాలయ సిబ్బంది, ఆశవర్కర్లు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# భారీ వాహనాల రవాణాతో అవస్థలు



రౌతులపూడి మండలంలోని ప్రధాన రహదారుల్లో ప్రయాణిస్తున్న భారీ వాహనాల రవాణాతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. గ్రామీణ రహదారుల్లో టన్నుల కొద్దీ బరువుతో వస్తున్న క్వారీ, క్రషర్ లారీలతో ప్రయాణికులు ఆందోళనకు గురౌతున్నారు. మండలంలోని ములగపూడి, ఎస్ పైడిపాల, మల్లంపేట, కుప్పంపాలెం గ్రామాల్లో క్వారీలు, క్రసర్లు పనిచేస్తున్నాయి. ఈ ప్రాంతానికి చెందిన నల్ల రాయికి డిమాండ్ ఉండటంతో వివిధ జిల్లాలకు ఇక్కడ నుంచే గృహ అవసరాలకు, ప్రభుత్వ నిర్మాణ పనులకు రవాణా సాగుతుంది. అంతేకాకుండా మండలంలోని మల్లాపురంలో చేపడుతున్న పోర్టు, సెజ్ నిర్మాణ పనులకు ఇక్కడి నుంచే రాయిని తరలిస్తున్నారు. దీంతో రాయిని తరిలించేందుకు భారీ వాహనాలను వినియోగిస్తున్నారు. త్వరితగతిన అన్‌లోడ్ చేయాలని, లేదంటే లోడింగ్ చేసుకోవాలనే ఆలోచనతో వాహనాలకు చెందిన డ్రైవర్లు అతివేగంగా వాహనాలను నడుపుతున్నారు. లోడుతో వెళ్లే వాహనాల సైతం వేగంగా వెళ్లడంతో ఒక్కోసారి లారీ నుంచి పెద్ద పెద్ద రాళ్లు సైతం కిందకు పడుతున్నాయి. వాహనాల రన్నింగ్‌లో పడుతున్న రాళ్లు వల్ల ఏ సమయంలో ఎటువంటి ప్రమాదాన్ని చవిచూడాల్సివస్తుందనే ఆందోళన నెలకుంది. ఇప్పటికే పలువురు ఈ రాళ్ల వల్ల గాయాలపాలైయిన సంఘటనలు ఉన్నాయి. అతివేగం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులు భయాందోళనకు గురౌతున్నారు. అతివేగం వల్ల జరిగిన ప్రమాదంలో ఇటీవల ఒక వ్యక్తి మృతి చెందిన పరిస్థితి ఉంది.భారీ వాహనాల రాకపోకల వల్ల రహదారిలో దుమ్ము, ధూళి రేగడంతో ప్రయాణికులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గనుల శాఖ కొన్ని నిబంధనలను పెట్టింది. వాస్తవంగా ప్రతీ రోజు ఉదయం సాయంత్రం రహదారిలో నీటితో తడపాల్సివుంది. లోడుతో వెళ్లే వాహనాలపై తప్పనిసరిగా టార్పాలిన్‌లతో కప్పాలి. కెపాసిటీకి మంచి లోడింగ్ చేయరాదనే నిబంధన ఉంది. వీటికితోడు గ్రామాల శివారు నుంచి ప్రత్యేక మార్గాలను వేసుకోవాల్సివుంది. అయితే క్వారీ, క్రషర్ యాజమాన్యాల ఇష్టారాజ్యంగా నల్ల రాయి రవాణా సాగిపోతుంది. ప్రభుత్వ నిబంధనలన్నీ ఆయా యాజమాన్యాలు గాలికి వదిలేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఈ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# సరుకుల్లో కోత..!



కాకినాడ :జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అమలవుతున్న స్త్రీ, శిశు సంక్షేమ సేవలు అరకొరగానే అందుతున్నాయి. సెంటర్లకు పూర్తిస్థాయిలో సరుకులు అందడం లేదు. అవీ సకాలంలో చేరడం లేదు. దీంతో గర్భిణులు, బాలింతలతోపాటు పిల్లలకు పౌష్టికాహారం అరకొరగానే అందుతుంది. రెండు నెలలుగా పలు కేంద్రాలకు ఆయిల్, కందిపప్పు సరఫరా కావడం లేదు. ప్రతినెలా మొదటి, రెండో శుక్రవారం లోపే లబ్ధిదారులకు సరుకులు ఇవ్వాల్సి ఉంది. అంటే 10వ తేదీ లోపు అందరికీ పంపిణీ పూర్తి కావాల్సి ఉన్నా క్షేత్రస్థాయిలో బియ్యం, కందిపప్పు, పాలు, గుడ్లు సకాలంలో చేరుకోని పరిస్థితి ఉంది. అయితే ప్రభుత్వం నిర్దేశించిన నిర్ణీత సమయానికే లబ్ధిదారులకు సరుకులు చేరుతున్నట్లుగా యాప్‌లలో నమోదు చేయాల్సిందిగా అంగన్‌వాడీ కార్యకర్తలపై అధికారుల తీవ్ర ఒత్తిళ్లు చేస్తుండడం చర్చనీయాంశంగా మారిందికాకినాడ జిల్లా పరిధిలోని 10 ప్రాజెక్టుల్లో 1986 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటి పరిధిలోని 16,43 మంది గర్భిణులు, 11,989 మంది బాలింతలు, 6 నెలల నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులు 1,06,949 మంది సేవలు పొందుతున్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం గర్భిణులు, బాలింతలు, 3 సంవత్సరాల లోపు పిల్లలకు ఇంటికే పౌష్టికాహారం కిట్లను అందజేస్తున్నారు. 3 నుంచి ఆరేళ్ల వయస్సు ఉన్న చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం నుంచి శనివారం వరకు అన్నం, పులిహోర, ఎగ్ ఫ్రైడ్ రైస్, వెజిటబుల్ రైస్, దోసకాయ, టమోటా, ఆకుకూర, బీరకాయ, సొరకాయ, మునగాకు, పాలకూర, పప్పు, కూరగాయలతోపాటు సాంబారు, 100 మి.లీ. కాచిన పాలు అందిస్తారు. పంపిణీ కాని ఆయిల్, కందిపప్పుమూడు సంవత్సరాల లోపు పిల్లలకు, గర్భిణులు, బాలింతలకు మొదటి శుక్రవారం తొలి విడతలో పాలు, గుడ్లు, బియ్యం, పప్పు, రెండో శుక్రవారం రెండో విడత గుడ్లు, పాలు, సంపూర్ణ పోషణ కిట్టు అందజేయాల్సి ఉంది. మూడు నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు కేంద్రాలలోనే భోజనాలు వండి పెట్టడంతోపాటు ఉడికించిన గుడ్డు, కాచిన పాలు అందచేయాల్సివుంది. అయితే జిల్లాలో 80 శాతం కేంద్రాలకు ఆయిల్, కందిపప్పు సరఫరా కావడం లేదని పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు చెబుతున్నారు. దీంతో చేసేదేమీ లేక సరుకుల్లో కోత విధిస్తున్నప్పటికీ మిగిలిన సరుకులనే లబ్ధిదారులకు అందిస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రతి నెల 10వ తేదీ లోపే పూర్తిస్థాయిలో సరుకులు చేరాల్సి ఉన్నా 15 నుంచి 20 తేదీ దాటినా పంపిణీ కాని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. బియ్యం, ఆయిల్, కందిపప్పు సకాలంలో లబ్ధిదారులకు ఇవ్వాలంటే ప్రభుత్వం ఎంఎల్ఎస్ పాయింట్లకు సరుకులను అంతకుముందే చేర్చాల్సి ఉంది. కానీ సరఫరా విధానం లోపాభూయిష్టంగా మారడంతో ప్రతి నెల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈనెల 5వ తేదీలోపు కేవలం పాలు, గుడ్లు మాత్రమే కేంద్రాలకు చేరుకున్నాయి.

# వినేశ్ ఫోగట్ కు స్వర్ణ లాంఛనాలు ఇవ్వాలి




కాకినాడ : భారత ఒలంపిక్స్ స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్ అభినందన సభను పౌర సంక్షేమ సంఘం నిర్వహించింది. మాధవ నగర్ ఆర్ ఎం సి గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమం నందు వాకర్స్ సంఘం ప్రతినిధులు శ్యాం ఇన్ స్టిట్యూట్ క్రీడాకారులు, విద్యార్థులు, యువజన, మహిళా, ఉద్యోగ, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. జాతీయ జెండాలతో ఫ్లెక్స్ చేపట్టి ర్యాలీ చేశారు. ఒలంపిక్స్ లో వినేశ్ జరిగిన అన్యాయం మరెవరికీ జరగకూడదన్నారు. ఒలంపిక్స్ కోర్టు వెండి పతకానికి అర్హురాలిగా సూచిస్తూ తీర్పు రిజర్వ్ కాబడినప్పటికీ బంగారు పతకం సాధిస్తే భారత ప్రభుత్వం చేపట్టే అధికార లాంఛనాలు ఏమైతే వున్నాయో వాటి పురస్కారాలు వినీశ్ కు భారత ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ లో 5 శాతం క్రీడా ప్రోత్సాహక నిధులు కేటాయించాలని తీర్మానించారు. క్రీడల్లో రాజకీయాలు తగవని పేర్కొన్నారు. పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు అధ్యక్షతన జరిగిన సభలో సత్యా స్కాన్ అధినేత డా. కాదా వెంకటరమణ, ప్రజా సంఘాల నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు , బి ఎస్ ఎఫ్ విశ్రాంత ఆర్మీ అధికారి మహేష్, మాజీ సైనికులు గంటా ప్రభాకరరెడ్డి, కార్మిక సంఘాల నాయకులు చింతపల్లి అజయ్ కుమార్, ఉద్యోగ సంఘం నాయకులు వి. రవికుమార్, కృష్ణాజీ, కామిరెడ్డి సూర్యప్రకాష్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



కాకినాడ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక వి.సూర్యనారాయణరాజు టీచర్స్ హోంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కెవివి.నగేష్ అధ్యక్షతన యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవిచక్రవర్తి, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ మాట్లాడారు. 1974 ఆగస్టు 10న యుటిఎఫ్ ఆవిర్భావం జరిగిందన్నారు. క్యాడర్, మేనేజ్‌మెంట్, ప్రాంతీయ విభేదాలను అధిగమించి ఉపాధ్యాయులందర్నీ ఐక్య పరచాలనే లక్ష్యంతో అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రస్థానం సాగిందన్నారు. హక్కులు, బాధ్యులు రెండు నేత్రాలుగా ఎందరో పోరాట యోధులు కృషి చేశారని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాల్లో అగ్రగామి సంఘంగా యుటిఎఫ్ నిలిచిందన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు కాకినాడలో ఈ ఏడాది డిసెంబర్ 14, 15, 16, 17 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా యుటిఎఫ్‌ను మరింతగా బలోపేతం చేసుకుని, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ ఉద్యమంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పివిఎన్.గణేశ్వరరావు, సంక్షేమ పథకం ప్రధాన కార్యదర్శి ఎన్.గోవిందరాజులు, జిల్లా కార్యదర్శి వజ్రపు మహేష్, సంక్షేమ పథకం డైరెక్టర్ ఎ. సీతారామరాజుతోపాటు వరహాలుబాబు, రవి శ్రీనివాస్, కెఎంకె మూర్తి, నఫీసా, తౌఫిక్, శ్రీదేవి, సుభద్ర, జహ, మాధురి పాల్గొన్నారు.రౌతులపూడి స్థానికంగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు కొరు ప్రోలు హరిబాబు, సీనియర్ నాయకులు కోళ్ల రాంబాబు యుటిఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు. రొట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నాగరాజు, తాతబాబు, ఆర్‌విఆర్.మూర్తి పాల్గొన్నారు.ఏలేశ్వరం ప్రత్తిపాడు ఎంఆర్‌సి భవనంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు చెరుకూరి చిన్నసత్యనారాయణ, జంధ్యాల అప్పలరాజు పాల్గొని పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సిహెచ్‌వి.సూర్యావతి, కృష్ణవేణి పాల్గొన్నారు.కోటనందూరు స్థానికవిద్యా వనరుల కేంద్రం సమీపంలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు దాడి గోవిందరావు పాల్గొని మాట్లాడారు. విశ్రాంత ఉపాధ్యాయులు వి.రామ లింగం, పి.దాలినాయుడు, ప్రకాశరావు, వై.వెంకట రమణ యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు.

## సినీ వాయిస్

# చైతూ అంటే ఇదే..



సినిమాల ద్వారా రీల్ లైఫ్ లో ప్రేక్షకులను అలరించే హీరోలు, రియల్ లైఫ్ లో తాము చేసే మంచి పనుల వల్ల 'హీరోలు' అనిపించుకుంటారు. అలాంటి అతికొద్ది మంది స్టార్స్ లో అక్కినేని నాగచైతన్య ఒకరు. అతను మంచి మనసున్న వ్యక్తి అని, గుడ్ హ్యూమన్ బీయింగ్ అని ఇండస్ట్రీలో టాక్ ఉంది. తోటి నటీనటులతో, దర్శకులతో ఎంతో వినయంగా నడుచుకునే చైతూ.. తన ఫ్యాన్స్ పట్ల ఎంతో ప్రేమను చూపిస్తారు. తన వ్యక్తిగత సిబ్బందిని కూడా సొంత కుటుంబ సభ్యుల మాదిరిగా చూసుకుంటారు. చై వారికి ఎంత విలువ ఇస్తారనే దానికి తాజాగా జరిగిన ఓ విషయాన్ని ఉదాహరణగా చెప్పుకోవచ్చు. కొంకిపూడి వెంకటేష్ అనే వ్యక్తి నాగ చైతన్యకు పర్సనల్ అసిస్టెంట్ గా వ్యవహరిస్తుంటారు. శుక్రవారం అతని పెళ్లి జరిగింది. రాజమండ్రిలో జరిగిన ఈ వివాహ వేడుకకు చైతూ హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, వారిని ఆనందింపజేశారు. అక్కడే చాలాసేపు సమయం గడిపి, వారి కుటుంబ సభ్యులను సంతోష పరిచారు. అక్కడికి విచ్చేసిన అభిమానులతో ఓపికగా ఫోటోలు దిగి వారి హృదయాలను గెలుచుకున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాగ చైతన్య ఆగస్టు 8న హీరోయిన్ శోభిత ధూళిపాళ్లతో నిశ్చితార్థం చేసుకున్న సంగతి తెలిసిందే. మరుసటి రోజే తన అసిస్టెంట్ మ్యారేజ్ కోసం హైదరాబాద్ నుంచి ప్రయాణం చేసి రాజమండ్రి వెళ్లారు. తన ఇతర పనులన్నీ పక్కన పెట్టి మరీ ఈ వివాహానికి అటెండ్ అయ్యారంటేనే చైతూ తన వ్యక్తిగత సిబ్బందికి, తన దగ్గర పనిచేసే వారికి ఎంత విలువ ఇస్తారో అర్థం చేసుకోవచ్చు. ఇది అక్కినేని వారసుడి సింప్లిసిటీని, డౌన్ టూ ఎర్త్ స్వభావాన్ని మరోసారి అందరికీ తెలియజేస్తోంది.

# చిట్టి అందాల కలర్‌ఫుల్ క్లీవేజ్ షో



హైదరాబాదీ అమ్మాయి ఫరియా అబ్దుల్లా జాతిరత్నాలు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన విషయం తెల్సిందే. మొదటి సినిమాతోనే భారీ విజయాన్ని సొంతం చేసుకున్నప్పటికి ఫరియా అబ్దుల్లా కి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రావడం లేదు. తెలుగు అమ్మాయిలు టాలీవుడ్ లో భారీ ఆఫర్లు దక్కించుకోవడం కష్టం అనే అభిప్రాయం ఉంది. దానికి తగ్గట్లే ఫరియా కి తెలుగు లో ఆఫర్లు ఎక్కువ రావడం లేదు. ఈ అమ్మడు మాత్రం బాలీవుడ్ అందాల ముద్దుగుమ్మల రేంజ్ లో సోషల్ మీడియా ద్వారా స్కిన్ షో ఫోటోలు షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షిస్తూ వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా మరోసారి పింక్ మోడ్రన్ ఔట్ ఫిట్ లో ఫరియా అబ్దుల్లా కన్నుల విందు చేసింది. క్లీ వేజ్ షో చేస్తూ హొయలు పోతూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన ఫోటోలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చింది. ఫిల్మ్ ఫేర్ అవార్డు వేడుకల్లో పాల్గొనేందుకు ఈ ఔట్ ఫిట్ తో రెడీ అయిన ఫరియా ఈ ఫోటోలతో పాటు... "ఒక రోజు ఇది నా సమయం" అని చెప్పడం నుండి "ఒక రోజులో ఒక రోజు" వరకు కొన్నిసార్లు మనం ఇప్పుడే జరుగుతున్నాయని మర్చిపోతాము అంటూ పోస్ట్ చేసింది. ఫరియా ఫోటోలతో పాటు ఆమె పోస్ట్ చేసిన కామెంట్ కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. హైట్ కారణంగా ఫరియా అబ్దుల్లా యంగ్ హీరోల సినిమాల్లో ఎక్కువ ఆఫర్లు సొంతం చేసుకోలేక పోతుంది అంటూ కొందరు సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొందరు మాత్రం తెలుగు అమ్మాయి అవ్వడం వల్లే ఫరియా కి ఆఫర్లు రావడం లేదు అంటున్నారు. మొత్తానికి ఆమె అందానికి, ప్రతిభ కి తగ్గ ఆఫర్లు రావడం లేదు అనేది వాస్తవం. టాలీవుడ్ లో కాకున్నా ఇతర భాషల్లో అయినా ఫరియా ప్రయత్నాలు చేయాలని ఆమె అభిమానులు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫోటోలకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఎంట్రీ ఇన్ స్టా లో దాదాపుగా మిలియన్ ఫాలోవర్స్ ను కలిగి ఉన్న ఫరియా అబ్దుల్లా ఇదే స్థాయిలో అందాల ప్రదర్శన చేస్తే కచ్చితంగా తక్కువ సమయంలోనే మరింత పాపులారిటీని సొంతం చేసుకోవడంతో పాటు ఉత్తరాది నుంచి కూడా ఆఫర్లతో పిలుపు దక్కే అవకాశాలు ఉన్నాయి.

# 2025 డిసెంబర్‌లో అవతార్-3




జేమ్స్ కామెరాన్ విజువల్ వండర్ అవతార్ -3 కోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. జేమ్స్ కామెరాన్ విజువల్ వండర్ అవతార్ -3 కోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. అవతార్ రెండు భాగాలు భారీ విజయం సాధించడంతో మూడవ భాగం కోసం వరల్డ్ అంతా ఎంతో ఎగ్జైట్ మెంట్తో ఎదురు చూస్తోంది. ఎప్పుడొస్తుందా? అని ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగిపోతుంది. అవతార్ - 3 రిలీజ్ తేదిని అధికారికంగా ప్రకటించారు. 2025 డిసెంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. అంటే మరో ఏడాదికి పై గా సమయం ఉంది. ఇక థర్డ్ పార్ట్ అగ్ని కాన్సెప్ట్ ని బేస్ చేసుకుని తెరకెక్కించినట్లు రివీల్ చేసారు. పంచభూతాల్లో అగ్ని మూడవది. ఇప్పుడు అవతార్ మూడవ భాగం కాబట్టి ఆ కాన్సెప్ట్ కిముడి పెట్టారు. మొదటి భాగం భూమండలపై తెరకెక్కించగా, రెండవ భాగాన్నిపూర్తిగా సముద్ర గర్భంలో హైలైట్ చేసారు. మొదటి భాగం పండోరా గ్రహంపై...రెండవ భాగాన్ని ది వేఆఫ్ వాటర్ బేస్ ని ఆధారంగా తీసుకుని రిలీజ్ చేసారు. పంచ భూతాల్లో ఇదో ఆర్డర్ అన్నది తెలిసిందే. ఫైర్ అండ్ యష్ సబ్ టైటిల్తో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఇక అవతార్ -4 రిలీజ్‌కి సంబంధించి గతంలోనే ప్రకటనిచ్చారు. అవతార్ -4, 2026 డిసెంబర్ లో రిలీజ్ కానుంది. అలాగే అవతార్ చివరి భాగం అవతార్ -5 2028 డిసెంబర్ లో రిలీజ్ చేయనున్నారు.

# సెప్టెంబర్ 6న మోక్షజ్ఞ ఎంట్రీ !



నందమూరి వారసుడు, నటసింహ బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీ ఖరారైన సంగతి తెలిసిందే. యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా విషయాన్ని రివీల్ చేసాడు. అయితే నందమూరి ఫ్యామిలీ నుంచి ఇంకా విషయం బయటకు రాలేదు. దీంతో ఇప్పుడు ఆసమయం ఆసన్నమైనట్లు కనిపిస్తుంది. అందుకు రెండు తేదీల్ని నందమూరి ఫ్యామిలీ బ్లాక్ చేసి పెట్టినట్లు నెట్టింట ప్రచారం సాగుతోంది. వివరాల్లోకి వెళ్తే.. బాలకృష్ణ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పరిశ్రమ భారీ ఎత్తున స్వర్ణోత్సవాలు నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 1న ఈ కార్యక్రమంగా గ్రాండ్ గా జరుగుతుంది. బాలయ్య ఇండస్ట్రీలో సాధించిన విజయాలు, అవార్డులు..రివార్డులు, 50 ఏళ్ల సినీ ప్రయాణం, రాజకీయంగా సాధించిన విషయాలపై ప్రత్యేకంగా వక్తలంతా మాట్లాడే అవకాశం ఉంది. ఆ కార్యక్రమానికి నందమూరి కుటుంబ సభ్యులంతా కూడా హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ రోజున మోక్షజ్ఞ ఎంట్రీ గురించి కూడా ఆ కుటుంబ సభ్యులు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందంటున్నారు. ఆ రోజున కచ్చితంగా బాలయ్య తనయుడి గురించిమాట్లాడే అవకాశం ఉంది. ఒకవేళ ఆ వేదికపై రివీల్ చేయకపోతే మరో తేదీ కనిపిస్తుంది. అదే సెప్టెంబర్ 6. ఆ తేదీకో ప్రత్యేక ఉంది. నందమూరి వారసుడు మోక్షజ్ఞ జన్మించింది అదే రోజు. కాబట్టి భారీ ఎత్తున పుట్టిన రోజు వేడుకలు ఎలాగూ సెలబ్రేట్ చేస్తారు. ఈ నేపథ్యంలో ఆ తేదీనైనా ఎంట్రీ గురించి అభిమనులతో ఫ్యామిలీ పంచుకునే అవకాశం ఉందని అంటున్నారు. ఈ రెండు తేదీల్లో ఏదో ఒక డేట్లో మోక్షజ్ఞ పేరు మారుమ్రోగడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. అలాగే ఈ చిత్రాన్ని బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని నిర్మించనున్నట్లు సమాచారం.

## క్రీడా వాయిస్


## రజత పతకానికి

# వినేష్ అర్హురాలు




ఒలింపిక్ ఫైనల్‌కు ముందు అనర్హత వేటు పడిన రెజ్లర్ వినేష్ ఫోగట్‌కు క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ మద్దతు తెలిపాడు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్టు చేశారు. "అన్ని క్రీడలకు నియమాలుంటాయి. ఆ నియమాలు సందర్భానుసారంగా ఉంటాయి. ఎప్పటికప్పుడు సవరించబడవచ్చు. వినేష్ ఫోగట్ ఫైనల్స్‌కు అర్హత సాధించారు, కానీ అధిక బరువు కారణంగా అనర్హులయ్యారు. ఇది వారి అర్హులైన పతకాన్ని దోచుకోవడంతో సమానం. క్రీడా విలువలతో కూడిన విధానం ఇది కాదు. డ్రగ్స్ వినియోగం వంటి కారణాలతో అథ్లెట్‌పై అనర్హత వేటు పడింది. కాబట్టి పతకం లేకుండా చివరి స్థానంలో ఉంచడం సమర్థనీయం. కానీ వినేష్ తన ప్రత్యర్థులను ఓడించి అడ్డంకులను దాటుకుని మొదటి రెండు స్థానాలకు చేరుకున్నారు. వారు ఖచ్చితంగా రజత పతకం గెలవడానికి అర్హులు. క్రీడల మధ్యవర్తిత్వ న్యాయస్థానం తీర్పు కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. వినేష్‌కు తగిన గుర్తింపు రావాలని ఆశిద్దాం, ప్రార్థిద్దాం' అని సచిన్ పేర్కొన్నారు. ఫైనల్స్‌కు ముందు వెయిట్ టెస్ట్‌లో నిర్దేశించిన బరువు కంటే 100 గ్రాములు ఎక్కువగా ఉండటంతో వినేష్ ఒలింపిక్స్‌లో 50 కిలోల రెజ్లింగ్ ఈవెంట్ కు అనర్హులుగా ప్రకటించారు. పతక విజేతను అనర్హులుగా ప్రకటించి చివరి స్థానానికి నెట్టారు. రజత పతకానికి అర్హురాలని చూపిస్తూ వినేష్ కోర్టును ఆశ్రయించారు. రెండు రోజుల రెజ్లింగ్ మ్యాచ్‌ల్లో రెండుసార్లు వెయిట్ టెస్ట్ నిర్వహించనున్నారు. ఇందులో సెమీ/క్వార్టర్/ప్రీక్వార్టర్ మ్యాచ్‌లకు ముందు జరిగిన తొలి టెస్టులో వినేష్ బరువు నిర్దేశించిన 50 కిలోల కంటే తక్కువగా ఉంది.

# మనీజా తలాష్‌పై అనర్హత వేటు






శరణార్థి ఒలింపిక్ టీమ్‌లోని ఆఫ్ఘన్ బి-గర్ల్ మనీజా తలాష్ పై పారిస్ ఒలింపిక్స్ నుండి అనర్హత వేటు పడింది. శుక్రవారం తన ప్రీ-క్వాలిఫైయర్ బ్రేకింగ్ రొటీన్‌లో తన దుస్తులపై "ఫ్రీ ఆఫ్ఘన్ ఉమెన్" అనే పదాలను ప్రదర్శించడంతో అనర్హత విధించినట్లు తెలిపారు. తాలిబాన్ పాలనలో ఆఫ్ఘనిస్తాన్ మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న ఆంక్షలకు వ్యతిరేకంగా ఆమె నిరసన తెలిపింది. స్పెయిన్‌లో నివసిస్తున్న తలాష్, నెదర్లాండ్స్‌కు చెందిన ఇండియా సర్జోతో ప్రీ-క్వాలిఫైయర్‌లో పోటీపడుతున్నారు. ఆమె ప్రదర్శన సమయంలో "ఫ్రీ ఆఫ్ఘన్ ఉమెన్" అనే పెద్ద తెల్ల అక్షరాలతో కూడిన లేత నీలం రంగు దుస్తువును ధరించింది. ఇదే ఆమె అనర్హతకు దారితీసింది. ఒలింపిక్స్‌లో ఆట లేదా మైదానంలో రాజకీయ నినాదాలు, ప్రకటనలను నిషేధమని, ఆ నిబంధనలను ఉల్లంఘించినందుకు అనర్హత వేటు విధించినట్లు బ్రేకింగ్స్ గవర్నింగ్ బాడీ ధృవీకరిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. 2021లో అఫ్గానిస్థాన్‌లో తాలిబన్ల పాలన వచ్చినప్పటినుంచి మహిళలు ఆంక్షలను ఎదుర్కొం టున్నారు. ఈ నేపథ్యంలో మనీజా అక్కడి పరిస్థితుల పట్ల ఇలా నిరసన తెలిపింది. "నా కలను చేరుకోవాలనుకుంటున్నాను కాబట్టి నేను ఇక్కడ ఉన్నాను. భయపడినందుకు కాదు" అంటూ ఒలింపిక్స్‌కు ముందు అసోసియేటెడ్ ప్రెస్‌తో అన్నారు.

# క్వార్టర్ ఫైనల్‌లో ఓడిన రీతికా



ఒలింపిక్స్-2024లో మహిళల 76 కేజీల ఫ్రీస్టైల్ క్వార్టర్ ఫైనల్‌లో రీతికా హుడా ఓటమి పాలయ్యారు. టాప్-సీడ్ కైజీ చేతిలో ఆమె ఓడారు. ఇరువురు రెజ్లర్లూ 1-1 స్కోరుతో సమానంగా ఉన్నప్పటికీ టెక్నికల్‌గా మెడెట్ కైజీ పైచేయి సాధించారు. దీంతో మెడెట్ కైజీని అంపైర్లు విజేతగా ప్రకటించారు. ఇక మెడెట్ కైజీ ఫైనల్ చేరితే రెపెచేజ్ విభాగంలో రీతికా హుడా కాంస్య పతక పోరుకు అర్హత సాధించనున్నారు. ఒలింపిక్స్ -2024లో శనివారం జరిగిన మహిళల 76 కిలోల ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో మరో భారత రెజ్లర్ క్వార్టర్ ఫైనల్ చేరుకుంది. భారత రెజ్లర్ రీతికా హుడా చక్కనైన ప్రదర్శనతో హంగేరీకి చెందిన బెర్నాడెట్ నాగిని ఓడించింది. రెండో రౌండ్‌లో 29 సెకన్లు మిగిలి ఉండగానే రిఫరీ 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలో రితికా హుడాను విజేతగా ప్రకటించారు. ఈరోజు మధ్యాహ్నం జరిగిన బౌట్‌లో బెర్నాడెట్‌పై 12-2తేడాతో రితికా పైచేయి సాధించింది. దీంతో 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిని అమలు చేశారు. ఇద్దరు రెజ్లర్ల మధ్య 10 పాయింట్ల తేడా వచ్చిన వెంటనే.. రిఫరీ బౌట్‌ను నిలిపి వేసి.. పది పాయింట్ల ఆధిక్యంలో ఉన్న రెజ్లర్‌ను 'టెక్నికల్ సుపీరియారిటీ' పద్ధతిలో విజేతగా తేలుస్తారు. క్వార్టర్ ఫైనల్లో రితిక.. కిర్గిస్తాన్‌కు చెందిన ఐపెరి మెడిట్ కిజీతో తలపడనుంది.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com